షణ్ముఖి
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
1 YEAR HAPPY WORK ANNIVERSARY...

సంపుటి : 2 సంచిక : 15 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 25 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 15 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 26 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-



## రాష్ట్రంలో సౌరవిద్యుత్‌కు
# ప్రోత్సాహం

ఏపీ విద్యుత్ శాఖకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

సోలార్ విద్యుత్ కార్యక్రమానికి పైలట్ ప్రాజెక్టుగా కుప్పం నియోజకవర్గం

సోలార్ ఎనర్జీ అంశంతో పాటు ఈ నెల 29వ తేదీన అనకాపల్లి జిల్లా పుడిమడకలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన పైనా సీఎం చంద్రబాబు ప్రస్తావన

**అమరావతి**

ఏపీ విద్యుత్ శాఖకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ శాఖపై వెలగపూడి సచివాలయంలో ఇవాళ(సోమవారం) ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సౌరవిద్యుత్‌కు ప్రోత్సాహంలో భాగంగా చేపట్టిన సోలరైజేషన్ కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారు. పీఎం సూర్యఘర్, ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ పరికరాల ఏర్పాటుపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటుపై సమీక్షించారు. కుసుమ పథకం, సోలార్ విలేజ్ కాన్సెప్ట్‌పై మాట్లాడారు. వందశాతం సోలార్ విద్యుత్ కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఏపీ ప్రభుత్వం తీసుకుందని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. సోలార్ ఎనర్జీ అంశంతో పాటు ఈ నెల 29వ తేదీన అనకాపల్లి జిల్లా పుడిమడకలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన పైనా సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. మోదీ చేతుల మీదగా %చీూజ% ద్వారా నేషనల్ గ్రిడ్ ఎనర్జీ లిమిటెడ్, హైడ్రోజన్ హబ్ నిర్మాణానికి పౌండేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఎన్టీపీసీ ద్వారా నేషనల్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ , హైడ్రోజన్ హబ్ నిర్మాణానికి ఫౌండేషన్ స్టోన్ వేసే కార్యక్రమ ఏర్పాట్లపైనా సీఎం చంద్రబాబు చర్చించారు. సోలార్ పవర్ కంప్రెసర్డ్ బయోగ్యాస్‌పై ఈ రివ్యూలో సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులతో మాట్లాడారు. - మిగతా3లో



## గ్రామాల్లోనూ
# హైవే తరహా రోడ్లు

తొలి విడతలో 18రూట్లు ఎంపిక

పీపీపీ విధానంలో గుత్తేదార్లకు రోడ్ల నిర్వహణ బాధ్యతలను అప్పగించేందుకు కసరత్తు

తొలుత 18 రోడ్లు, తర్వాత 68 రోడ్లలో అమలుకు యోచన

**అమరావతి**

ప్రస్తుతం జాతీయ రహదారులపై వాహనాల ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. హైవేలపై ఎక్కడా గుంతలు కనిపించవు. ఐదేళ్లకోసారి తప్పనిసరిగా కొత్త బీటీ లేయర్ వేస్తారు. ఎందుకంటే మొత్తం నిర్వహణంతా గుత్తేదారే చూసుకుంటారు కాబట్టి. ఇకపై రాష్ట్రంలోని పలు ఆర్అండ్‌బీ రోడ్లలో కూడా ఇటువంటి విధానమే అమలు చేసేందుకు ప్రభుత్వం - మిగతా3లో



## మహారాష్ట్ర సీఎంగా
# దేవేంద్ర ఫడ్నవిస్

- డిప్యూటీ సీఎంలుగా ఆ ఇద్దరు..
- ఏక్‌నాథ్ షిండే సీఎం కావడం వల్ల బీఎంసీ ఎన్నికల్లోనూ, ఇతర మున్సిపల్ ఎన్నికల్లోనూ లాభదాయకంగా ఉంటుంది
- మహారాష్ట్రలో ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములా మళ్లీ రిపీట్ కావచ్చని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## ప్రపంచంలో ఎన్నో దేశాలు
# ఇలానే అభివృద్ధి చెందాయి



- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- ఈ రంగం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది
- రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు

**అమరావతి**

టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ, పర్యటక, ఆర్. అండ్ బి. శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొనగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ రంగం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని.. ప్రపంచంలో ఎన్నో దేశాలు కేవలం టూరిజం ద్వారానే అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని టూరిజం హబ్ గా మార్చేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో - మిగతా3లో



## రాజ్యసభలో
# గందరగోళం


- అదానీ వ్యవహారంపై చర్చకు పట్టుపట్టిన విపక్షాలు..
- అదానీ అవినీతి అంశంపై చర్చించాలని ఆయన పట్టుపట్టారు
- అదానీ అవినీతి అంశం దేశాన్ని ప్రభావితం చేస్తోంది
- అదానీకి ప్రధాని నరేంద్ర మోదీ మద్దతుగా నిలుస్తున్నారు

## అర్హులైన వారందరికి
# రేషన్ కార్డులు

- కొత్త రేషన్ కార్డుల మంజూరుపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం
- డిసెంబర్ 2వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు చర్యలు
- గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా రేషన్ కార్డులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే.

**అమరావతి**

రాష్ట్రంలో లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. అందుకోసం డిసెంబర్ 2వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తుంది. ఆ క్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తుల్లో.. విభజన, మార్పులు, చేర్పులకూ అవకాశం కల్పిస్తున్నట్లు సమాచారం. సంక్రాంతి లోపు అర్హులను గుర్తించి.. వారికి - మిగతా3లో



## మంది వ్యక్తులు సభలో
# గందరగోళం సృష్టిస్తున్నారు

- దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది.
- 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశం
- పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరం

## జగన్ ఇచ్చిన అనుమతులు
# రద్దు చేయండి




- చంద్రబాబుకు షర్మిల లేఖ
- అదానీతో జగన్ చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలన్న షర్మిల
- అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారమన్న షర్మిల
- అర్ధరాత్రి అనుమతులు ఇవ్వడంపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్
- జగన్ 1750 కోట్లు లంచం

**అమరావతి**

అదానీ కంపెనీలకు జగన్ అనుమతులు ఇవ్వడం మీద దర్యాప్తు జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల లేఖ రాశారు. అదానీతో మాజీ సీఎం - మిగతా3లో

వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
2 | సోమవారం 25 నవంబర్ 2024

# జగన్ ఇచ్చిన అనుమతులు రద్దు చేయండి

-మొదటిపేజీ తరువాయి

జగన్ చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని ఆ లేఖలో కోరారు. అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారం అన్నారు.

ప్రముఖ వ్యాపారవేత్త అదానీతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అక్రమ డీల్‌తో 25 ఏళ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై పడే భారం రూ.1.50 లక్షల కోట్లు అని.. ఈ డీల్‌ను వెంటనే రద్దు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి సుదీర్ఘ లేఖను రాశారు.

అదానీతో షర్మిల చేసుకున్నది అక్రమ ఒప్పందం అని షర్మిల ఆరోపించారు. దీనివల్ల 25 ఏళ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై పడే భారం 1.50 లక్షల కోట్లు అని అన్నారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో అదానీ నుంచి రూ.1750 కోట్ల ముడుపులు అందుకున్న జగన్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీబీఐతో లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వం హయాంలో అర్ధరాత్రి అనుమతులు ఇవ్వడం ఎందుకో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమ డీల్ కారణంగా పాతికేళ్లపాటు ప్రజలపై లక్షన్నర కోట్ల రూపాయల భారం పడుతోందన్నారు. అదానీతో జరిగిన ఒప్పందాలను రద్దు చేసి, ఆ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సూచించారు.

### లేఖలోనే సమగ్ర సారాంశం..

విద్యుత్ కొనుగోళ్ల విషయంలో లంచాలు తీసుకున్నట్లు ఇప్పటికే అమెరికాకు చెందిన దర్యాప్తు సంస్థలు నిరూపించాయి. స్కీంల కోసం స్కాంలకు పాల్పడ్డట్లు ఆధారాలు సైతం చూపించాయి. అదానీకి చెందిన గ్రీన్ ఎనర్జీ కంపెనీతో 2021లో గత వైసీపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ద్వారా స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అండ్ కో కి రూ.1750కోట్లు నేరుగా లంచాలు ముట్టినట్లు అమెరికా కోర్ట్ లో తీవ్ర అభియోగాలు మోపబడ్డాయి. దిగ్గజ వ్యాపారవేత్తగా అదానీ మన దేశం పరువు ప్రపంచం ముంగిట తీస్తే, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర పరువును తీశారు. తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బ తీశారు. లంచాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా మరింత నష్టాల్లోకి నెట్టారు. అదానీ, జగన్ మోహన్ రెడ్డి మధ్య జరిగిన వ్యాపార లావాదేవీలు మొత్తం రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను దోచుకొనే భారీ కుంభకోణంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.

### అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెనుభారం

సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా అదానీతో గత ప్రభుత్వం 25ఏళ్లకు గాను ఒప్పందం చేసుకుంది. 2021 డిసెంబర్ 1న 7వేల మెగావాట్ల విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఒప్పందాలు జరిగాయని, రాష్ట్రంలో రైతుల కోసం ఈ విద్యుత్ ను వినియోగించనున్నట్లు అప్పుడు ప్రకటించుకున్నారు. ఇది అత్యంత కారుచౌక అని, విద్యుత్ కొనుగోళ్లలో వైసీపీ ప్రభుత్వం సాధించిన విజయంగా గొప్పలు చెప్పుకున్నారు. కానీ అదానీ దగ్గర నుంచి గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ.1.99పైసలకు కొంటుంటే, అంధప్రదేశ్ రాష్ట్రం మాత్రం యూనిట్ ధర రూ.2.49 పైసలుగా అగ్రిమెంట్ చేసుకున్నారు. గుజరాత్ కంటే 50పైసలు ఎక్కువ పెట్టి కొన్నారు. ఈ ఒప్పందం సమయంలో విద్యుత్



సరఫరాకు అదనపు చార్జీల భారం ఉండదని చెప్పారు. కానీ తెలిసిన విషయం ఏంటంటే, ట్రాన్స్మిషన్ చార్జీలతో పాటూ అదానీ పవర్ రాష్ట్రానికి చేరే సరికి ఇతర చార్జీలు కలుపుకొని యూనిట్ ధర 5 రూపాయల కంటే ఎక్కువగా పడుతుంది. ఎక్కువ రేటు పెట్టి సోలార్ పవర్ కొన్నందుకు గాను 25ఏళ్లకు రాష్ట్ర ప్రజలపై పడే భారం అక్షరాల లక్ష కోట్లు. ట్రాన్స్‌మిషన్ చార్జీల భారం అదనంగా మరో 50వేల కోట్లు. అంటే అదానీతో జగన్ మోహన్ రెడ్డి గారు రూ.1750కోట్ల లంచాలకు ఆశపడి చేసుకున్న ఒప్పందానికి రాష్ట్రం నెత్తిన పడే భారం రూ.1.50లక్షల కోట్లు. ఇదంతా అదానీకి దోచిపెట్టే కుట్ర కాకపోతే మరేంటి..? ఈ లక్షా 50వేల కోట్ల రూపాయల దోపిడీలో జగన్ గారికి ముట్టే వాటాలు ఎంత? ఇదంతా తేలాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే సర్దుబాటు చార్జీల పేరుతో రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.17వేల కోట్ల భారం మోపారు. దీనికి అదనంగా అదానీతో చేసుకున్న అక్రమ ఒప్పందాలకు ప్రతి ఏటా రూ.5వేల కోట్ల భారం పడనుంది.

### అర్ధరాత్రి అనుమతుల వెనుక దర్యాప్తు జరగాలి

అదానీతో చేసుకున్న విద్యుత్ కోనుగోళ్ల ఒప్పందాలు మొత్తం సీఎంవో నుంచే నడిచాయి. ఈ విషయాన్ని స్వయంగా అప్పటి విద్యుత్ శాఖ మంత్రి ఒప్పుకున్నారు. పిలిచి ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెట్టానని చెప్పారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అదానీని కలిసిన తెల్లవారే సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ వచ్చింది. అదానీ తక్కువ ధరకు విద్యుత్ ఇచ్చేందుకు ఒప్పుకున్నారని, గ్రీన్ ఎనర్జీ కంపెనీతో ఒప్పందం చేసుకోవాలని సెకీ కోరగా, ఉన్నఫలంగా అన్ని పనులు పక్కన పెట్టి, మరునాడే రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం పెట్టారు. అదానీతో ఒప్పందాలను ఆమోదిస్తూ అప్పటి వరకు చేసుకున్న అగ్రిమెంట్‌లు అన్ని రద్దు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కూడా ఎటువంటి ప్రజాభిప్రాయం సేకరించకుండా, అదే కంపెనీ ఇతర రాష్ట్రాల్లో చేసుకున్న ఒప్పందాలను పరిశీలించకుండా వెంటనే ఆమోదముద్ర వేశారు. ఆర్థిక, విద్యుత్ శాఖలు సైతం ఒప్పంద దస్త్రానికి అనుమతులు ఇచ్చేందుకు అర్ధరాత్రి వరకు పని చేశారని, కేవలం 7గంటల్లోనే అన్ని రకాల క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఇచ్చారని పత్రికల కథనాల ద్వారా చూస్తున్నాం. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఏ స్వలాభం లేకుంటే, రూ.1750కోట్ల లంచాలు తీసుకోకుంటే, ఇంత హుటాహుటిన సోలార్ పవర్ ను కొనాల్సిన అవసరం ఏమొచ్చిందో, నిజనిజాలు ఏంటో రాష్ట్ర ప్రజలకు తెలియాలి.

### అదానీతో ఒప్పందాల రద్దుతో పాటూ, కంపెనీని తక్షణమే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి.

విద్యుత్ కొనుగోళ్ల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం చేసుకున్న ఈ ఒప్పందాన్ని తక్షణం రద్దు చేయాలి. అలాగే 2019 నుంచి 2024మధ్య అదానీతో జరిగిన ఒప్పందాల మీద పూర్తిగా విచారణ జరగాలి. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన పాలనలో రాష్ట్రాన్ని అదానీ గ్రూప్స్ కి బ్లాంక్ చెక్ లా రాసి ఇచ్చారు. నేల, నీరు, నింగి, ఖనిజం ఇలా అన్ని సహజ వనరులను అదానీకి దోచి పెట్టారు. అదానీ కన్ను పడితే కాదనకుండా సర్వం దోచిపెట్టారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం కోసం అదానీ కంపెనీకి లక్షల ఎకరాలను ధారాదత్తం చేశారు. జలవిద్యుత్ తయారీ కోసం అంటూ రాష్ట్రంలో సాగునీటి రిజర్వాయర్లను కూడా రాసి ఇచ్చారు. లక్షల మందికి ఉద్యోగాల కల్పన పేరు చెప్పి రాష్ట్రాన్ని అదానీకి కట్టబెట్టారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అదానీ కంపెనీ నుంచి జగన్ మోహన్ రెడ్డికి వేల కోట్లు ముడుపులు ముట్టాయి తప్పా .. ఏ ఒక్కరికి ఒక్క ఉద్యోగం రాలేదు. సొంత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని దోచుకోవాలని చూసిన అదానీ గ్రూప్స్ కి ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అర్హత లేదు. అదానీ కంపెనీని పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్లాక్ లిస్ట్ కంపెనీగా పరిగణించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

### అదానీకి చెక్ పెడతారా లేక మీరు అంటకాగుతారా..?

విద్యుత్ కొనుగోళ్ల ద్వారా లబ్ధి పొందేందుకు అదానీ కంపెనీ ఏకంగా రూ.1750కోట్ల లంచం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఇచ్చినట్లు ప్రపంచం మొత్తం దుమ్మెత్తి పోస్తుంది. మన దేశం, రాష్ట్రం పరువు తీసేలా అంతర్జాతీయ మార్కెట్‌లో చర్చల మీద చర్చలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా మీ కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదు. ముడుపుల అంశంలో కనీసం మీరు నోరువిప్పడం లేదు. అంటే అదానీ మీకు కూడా ఆఫర్లు పెట్టారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పటికే అమరావతి ఇన్నర్ రింగ్ ప్రాజెక్ట్ తో పాటూ, రోప్ వే నిర్మాణం, బీచ్ శాండ్ ఉత్పత్తుల ప్రాజెక్టులు, కొత్తగా సోలార్, హైడ్రో పవర్ ప్రాజెక్టులు అదానీ కి కట్టబెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం. ముడుపుల వ్యవహారంలో అదానీ కంపెనీ చేసే కుట్ర ఏంటో తేటతెల్లం అయ్యింది. రాష్ట్రంలో సహజ వనరుల దోపిడీకి అదానీ చేసిన కుట్ర ఏంటో బహిర్గతం అయ్యింది. అమెరికా దర్యాప్తు సంస్థల ద్వారా అసలు విషయం బయటపడ్డాక మళ్లీ మీరు కూడా ఆ కంపెనీతోనే ముందుకు వెళతారా లేక రాష్ట్రంలో అదానీ గ్రూప్స్ ను బ్లాక్ లిస్ట్ లో పెడతారా తేల్చుకోవాలి.

గంగవరం పోర్టు అదానీకి అమ్మడంపైనా విచారణ జరగాలి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ . వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాల కోసం గంగవరం పోర్టును నిర్మించారు. బీఓటీ అగ్రిమెంట్ కింద ఈ పోర్ట్ నిర్మాణం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద 2800 ఎకరాలు పోర్ట్ కు బదలాయించారు. మొత్తం వాటాల్లో ప్రభుత్వ వాటా 10.45శాతం. 30ఏళ్ల తర్వాత తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి దక్కే విధంగా ఆనాడు ఒప్పందాలు కూడా జరిగాయి. ఈ లెక్కన 2039లో గంగవరం పోర్టు పూర్తిగా ప్రభుత్వపరం కావాల్సి ఉంది. కానీ 2021లో రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్న 10శాతం వాటాను అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అతి తక్కువ ధరకు అంటే రూ.640కోట్లకే పోర్టును అదానీకి కట్టబెట్టారు. 2021నాటికి పోర్టు పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్న వాటా ఖరీదు దాదాపు రూ.9వేలకోట్లకు పైమాటే. కానీ అత్యంత తక్కువ ధరకు అదానీకి అమ్మడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు ముట్టినట్లు అనుమానాలు కలుగుతున్నాయి. గంగవరం పోర్టు తక్కువ ధరకు కట్టబెట్టడం వెనుక దాగి ఉన్న మర్మమేంటో కూటమి ప్రభుత్వం భయట పెట్టాలి. 2008న అప్పటి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ప్రకారం గంగవరం పోర్ట్ తిరిగి ప్రభుత్వ పరం అయ్యేలా చర్యలు చేపట్టాలి.

# టీడీఆర్ బాండ్స్ లో అవకతవకలు

**తిరుపతి :** తిరుపతి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి పాదాల చెంత వెలిసిన నగరం.. ప్రతి రోజు లక్షల మంది రాకపోకలు సాగిస్తుంటారు. తిరుపతి అభివృద్ధికి ఏ ప్రభుత్వం వచ్చినా అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటుంది. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో.. ఈ నగరానికి ఏమైంది. అన్నట్లు తయారైంది పరిస్థితి.. 5 సంవత్సరాలు అడ్డగోలు నిర్ణయాలతో, పాలకుల ఓంటెద్దు పోకడతో తిరుపతి సిటీ స్థాయి దిగజారింది. ప్రజల సమస్యల పరిష్కారానికంటే తమ సొంత లాభం కోసం ప్రజా ప్రతినిధులు పనిచేశారన్న ఆరోపణలున్నాయి.కార్పోరేషన్ కు జరిగిన ఎన్నికలలో ప్రతిపక్షం గెలవ కూడదని.. అప్పటి వైసీపీ నేతలు అధికారాన్ని అడ్డంపెట్టుకుని ప్రత్యర్థులతో అసలు నామినేషన్లు కూడా వేయనివ్వలేదు.. వేసిన చోట బెదిరించి మరీ ఉపసంహరింప చేసి ఏకగ్రీవం చేసారు. కొన్నిచోట్ల నామినేషన్లు అనర్హత వేటుతో అడ్డు తొలగించారు.. తర్వాత మేయర్‌ను కేవలం కీలుబొమ్మగా మార్చి అప్పటి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి , అయన కూమారుడు అభినయ్‌రెడ్డిలు చక్రం తిప్పారని పెద్ద ఎత్తున అరోపణలు వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విదంగా ఇద్దరు డిప్యూటీ మేయర్ల సంస్కృతి వైసీపీ పాలనలో ప్రారంభమైంది. అందులో దులో బాగంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ శిరీష మేయర్‌గా ఎంపిక కావడంతో డిప్యూటీ మేయర్‌గా మొదట ముద్ర నారాయణను ఎంపిక చేసారు. తర్వాత ఎమ్మెల్యే కూమారుడు భూమన అభినయ్ రెడ్డి రెండవ డిప్యూటీ అయ్యాడు. అప్పటికే పాలక వర్గం మొత్తం అభినయ్ కనుసన్నలలో నడుస్తుంది. తర్వాత అతను డిప్యూటీ మేయర్ కూడా కావడంతో మేయర్ పూర్తిగా డమ్మి అయ్యారు.పాలకమండలి సమావేశాలలో మేయర్ మాత్రమే ఉన్నతాసనంలో కూర్చోవాల్సి ఉండగా.. తిరుపతిలో మాత్రం ఎమ్మెల్యే, కమిషనర్ కూడా సభ్యులకు ఎదురుగా వేదిక మీద ఉండేవారు.. అయితే ప్రభుత్వం మారిన తర్వాత ప్రస్తుత జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఎక్కడా లేని ఆ సంప్రదాయానికి తెర దించారు. మేయర్ మాత్రమే సభ్యుల ఎదురుగా కూర్చొనేలా చర్యలు తీసుకున్నారు.ఆ క్రమంలో జూపార్క్ రోడ్ లో టూరిజం శాఖ ముంతాజ్ హోటల్ కు అనుమతి ఇచ్చింది. ఎస్వీ యూనివర్సిటి మధ్య నుంచి ఆ హోటల్ వరకు రహదారి వెళ్ళే విధంగా నగర పాలక సంస్థ మాస్టర్ ప్లాన్ రూపొందించి పనులు ప్రారంభించాలని చూసింది. అయితే విద్యార్థి సంఘాలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకించడంతో వారిని అణచి వేయడానికి ప్రయత్నించారు. అయితే పూర్వ విద్యార్థులు కోర్టుకు వెళ్ళడంతో పాటు స్థానిక ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. చివరి వరకు ఎస్వీ యూనివర్సిటిలో రహదారులు వేయడానికి ప్రయత్నించి విఫలం అయ్యారు. ఇది అప్పటి పాలక మండలికి తగిలిన మొదటి దెబ్బ అని చెప్పవచ్చు.ముంతాజ్ హోటల్ వ్యవహారంతో మొదటి సారిగా వైసీపీ నాయకుల పై తిరుపతిలో బహిరంగంగా వ్యతిరేకత కనిపించింది. తర్వాత బలవంతంగా తిరుపతి చుట్టు పక్కల మాస్టర్ ప్లాన్ రహదారుల పనులు ప్రారంభించారు. వాటికి సంబంధించి టీడీఅర్ బాండ్స్ ఇష్యూతో రాష్ట వ్యాప్తంగా నగర పాలక సంస్థ పరువు గంగలో కలసి పోయింది. టీటీడీ పాలకమండలిలో సైతం చక్రం తిప్పిన భూమన.. టీటీడీ నిధుల్లో ఒక శాతం తిరుపతి లో స్కావెంజర్స్ నియామాకానికి ఇవ్వాలని పాలక మండలిలో తీర్మానం చేసినప్పుడు పెద్ద ఎత్తున విమర్శలు పాలయ్యారు. ఆ సందర్బంగా తమ మందిమాగదుల ద్వారా సెల్ఫ్ ప్రొటెక్షన్ చేయించుకోవడానికి ప్రయత్నించి మరింత అభాసు పాలయ్యారు.అయితే తాము అనుకున్నవన్నీ చేయడానికి.. తమకు అనుకూలమైన సిబ్బందిని తెచ్చుకున్నారు. గతంలో విశాఖ తో పాటు అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో పనిచేసిన వివాదాస్పద అధికారిని డిప్యూటేషన్ మీద తెప్పించుకుని మాస్టర్ ప్లాన్ రహదారుల దందా చేయించారు. అదే విదంగా పుంగనూరు, కుప్పంలో పనిచేసిన వివాదాస్పద అధికారి వర్మను సైతం తిరిగి తెప్పించుకున్నారు. మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కమషనర్‌లను ఏరికోరి నియమించుకున్నారు. వీరందరి సాయంతో ఓటర్ల జాబితా ను సైతం అడ్డగోలుగా మార్చి వేసారు.స్మార్ట్ సిటీ నిధులను మంచి నీళ్ళలా ఖర్చు పెట్టారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ.. నిబంధనలు తుంగలో తొక్కి కపిల తీర్థం సర్కిల్‌లో ట్రాఫిక్ కు ఇబ్బంది అయినప్పటికి నిర్మించిన హోటల్.. స్మార్ట్ సిటీ నిధులు సుమారు 2కోట్లకు పైగా ఖర్చు పెట్టి విలాసవంతమయిన హోటల్ నిర్మింప చేసిన భూమన తన అనుచరుడుడికి లీజుకు ఇచ్చారు. అయితే మారిన ప్రభుత్వం కూడా ఎందుకో దాని పైన చర్య తీసుకోలేదు..ఇలాంటి వ్యవహారాలు పెద్ద ఎత్తున గత ఐదు సంవత్సరాలలో నడిచాయంట.మాజీ ప్రజా ప్రతినిధులకు సహాకరించిన అదికారులపై గత మూడు నెలలుగా విజిలెన్స్ తో పాటు శాఖ పరమైన విచారణ కొనసాగుతుంది. గత వారంలో మూడు రోజుల పాటు అనంతపురం రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్ నేతృత్వంలో మూడు బృందాలు తిరుపతిలో విచారణ చేపట్టాయి. ఆ తర్వాత మళ్లీ తిరుపతికి చేరుకున్న విచారణ బృందం తమ పని చేసుకుపోతోంది. ఇటీవల బదిలీ అయిన రెవెన్యూ అధికారి కేఎల్ వర్మ, మేనేజర్ చిట్టిబాబు, డీఈ విజయకుమార్ రెడ్డిపై అక్రమ ఆరోపణలపై లోతుగా విచారణ చేస్తున్నట్టు తెలుస్తోంది.వైసీపీ ప్రభుత్వంలో పుంగనూరు మున్సిపల్ కమిషనర్‌గా కూడా పనిచేసిన వర్మ అవకతవకలపై ప్రత్యేక దృష్టిపెట్టినట్టు సమాచారం. ఇప్పటికే విచారణ కమిటీ బృందంపై తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నట్టు తెలిసింది. అయితే ఆర్డీ విశ్వనాథ్ ముక్కుసూటిగా వ్యవహరిస్తారన్న పేరుండడంతో విచారణ ఎదుర్కొంటున్న వారి ఎత్తులు పారడం లేదన్న ప్రచారం జరుగుతోంది. మరో రెండు రోజుల్లో విచారణ పూర్తికానుందని, నివేదికను డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు అందజేయనున్నట్టు సమాచారం.ఓ వైపు శాఖ పరమైన విచారణ.. మరో వైపు విజిలెన్స్ విచారణ జరగుతున్న నేపథ్యంలో నగర పాలక సంస్థ అధికారులు భయపడుతున్నారంట. తాము ఊడిగం చేసిన వార అధికారం కోల్పోవడంతో.. తమను బయటపడేసే వారి కోసం అమరావతి చుట్టు తిరుగుతున్నారంట. మొత్తం మీద పాపాలకు సహాకరిస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని అంటున్నారు. అయితే ప్రస్తుతం కూడా తిరుపతిలో వైసీపీ నేతల పెత్తనమే నడుస్తుండటంపై టీడీపీ కేడర్ రకరకాల అనుమానాలు వ్యక్తం చేస్తుంది. ప్రస్తుత కార్పొరేషన్ కమిషనర్‌పై అధికార పార్టీ వర్గాలు ఇన్చార్జ్ మంత్రికి ఫిర్యాదు చేశాయి. అయితే ఇంత వరకు ఆయన్ని బదిలీ చేయలేదు, ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు తిరుపతి అక్రమాలపై సీరియస్‌గా దృష్టి పెట్టకపోతే.. ౧

## రాష్ట్రంలో సౌరవిద్యుత్‌కు ప్రోత్సాహం

-మొదటిపేజీ తరువాయి



శ్రీశైలం ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యపై చర్చ.. శ్రీశైలం–హైదరాబాద్ హైవే రద్దీ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యపై అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి, శ్రీశైలం ఘాట్ రోడ్డుతో పాటు మల్లన్న దేవాలయానికి వెళ్లే మార్గాల్లో రద్దీని చక్కదిద్దాలని సూచించారు. రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రాకపోకలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. శాశ్వత పరిష్కారానికి సమగ్ర అధ్యయనం చేపట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. కార్తీక మాసం కావడంతో వేలాదిగా భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వస్తున్నారని అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో పెరిగే రద్దీని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారిపై తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యను స్వయంగా పరిశీలించి, పరిష్కార మార్గానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బీ, ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. అవసరమైతే పొరుగు రాష్ట్ర అధికారులతో సమస్యపై చర్చించి, సమన్వయంతో భక్తుల ఇబ్బందులను పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## అర్హులైన వారందరికి రేషన్ కార్డులు

-మొదటిపేజీ తరువాయి

కార్డులు అందజేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది.

ఈ నేపథ్యంలో నేడో రేపో కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియకు సంబంధించి.. విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు కొత్త రేషన్ కార్డుల మంజూరు అంశంపై ఇటీవల రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయితే లబ్దిదారులకు మంజూరు చేసే.. కార్డు రంగుతోపాటు దానిపై ముద్రించే చిహ్నాల ఎంపిక చేసే పనిలో అధికారులు నిమగ్నమైనట్లు ఆయన తెలిపారు.

చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేసుకుంటూ వస్తుంది. ఆ క్రమంలో లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు ప్రయత్నాలు చేపట్టింది. డిసెంబర్ 2 వ తేదీ అనంతరం కొత్త రేషన్ కార్డులు జారీకి చర్యలు చేపట్టనుంది. ఈ ప్రక్రియ డిసెంబర్ 28వ తేదీ వరకు కొనసాగుతోందని తెలుస్తుంది.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా రేషన్ కార్డులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే గత కొంతకాలంగా కొత్త రేషన్ కార్డుల మంజూరు చేయ లేదు. దీంతో కొత్తగా పెళ్లైన జంటలు, కుటుంబ సభ్యుల జాబితాలో మార్పులు చేర్పులు చేయాల్సిన వారితోపాటు అర్హత గల లబ్దిదారులు సైతం కొత్త రేషన్ కార్డుల మంజూరు కోసం ఎదురుచూస్తున్నారు.

అర్హులైన వారందరికి తక్షణమే రేషన్ కార్డులు జారీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. అందుకోసం మ్యారేజ్ సర్టిఫికేట్ ఆధారంగా కొత్తగా పెళ్లైన వారికి రేషన్ కార్డులు అందించనుంది. వచ్చే ఏడాది సంక్రాంతి నాటికి కొత్త రేషన్ కార్డులు.. లబ్దిదారులకు అందజేయడం ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించినట్లు తెలుస్తుంది. రాష్ట్రంలోని సంక్షేమ పథకాలకు.. రేషన్ కార్డులు కీలక ప్రామాణికంగా మారింది. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగస్తుల్లో అత్యధిక శాతం మంది తెల్ల రేషన్ కార్డులు పొందినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో కూటమి సర్కార్ మరోసారి వారి వివరాలను పరిశీలించి వారి అనర్హులగా గుర్తించి.. వారి రేషన్ కార్డులను రద్దు చేయనుందని సమాచారం.

## ప్రపంచంలో ఎన్నో దేశాలు ఇలానే అభివృద్ధి చెందాయి..

-మొదటిపేజీ తరువాయి

ముందుకు వెళ్లాలని సూచించారు. ఆలయాలు, పర్యావరణం, సాహస క్రీడలు తదితర అంశాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వెల్లడించారు. ఏటా పది శాతం అభివృద్ధికి అవకాశం ఉన్న పర్యాటక రంగాన్ని సీఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకువెళ్తామని వివరించారు.

## గ్రామాల్లోనూ హైవే తరహా రోడ్లు




-మొదటిపేజీ తరువాయి

కసరత్తు చేస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానం (%ౖఔౌ%) ద్వారా గుత్తేదార్లకు రోడ్ల నిర్వహణ అప్పగించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

రోడ్ల బాధ్యతంతా గుత్తేదారులదే : ఏటా ఆయా రోడ్లలో వర్షాలకు గుంతలు పడితే వాటిని పూడ్చేందుకు ప్రభుత్వం నుంచి నిధుల కేటాయింపు కోసం ఎదురుచూడటం, ఐదేళ్లకోసారి రెన్యువల్స్ వేసేందుకు అనుమతులు తీసుకోవడం వంటివి ఇకపై ఉండవు. చివరకు రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కల తొలగింపు కోసం కూడా ప్రభుత్వం నుంచి అనుమతులు, నిధుల కేటాయింపునకు వేచి ఉండాల్సిన పరిస్థితి. ఇకపై ఇటువంటిదేమీ లేకుండా పీపీపీ విధానంలో ఆయా రోడ్ల నిర్వహణ బాధ్యత మొత్తాన్ని గుత్తేదారే చూసుకుంటారు. వాహన రద్దీ ఎక్కువగా ఉండే రాష్ట్ర రహదారు (%హ్ఫ్వ ఎఅస్త్రప్త్రఘ్ఘఎ%)ల్లో తొలి విడత 18 రోడ్లను, అనంతరం రెండో విడతలో 68 రోడ్లను ఎంపిక చేశారు.

### సాధ్యాసాధ్యాలపై అధ్యయనం

ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం మొదటి విడత కింద ఎంపిక చేసిన 18 రోడ్లలో 1,307 కి.మీ వరకు అధ్యయనం చేస్తారు. అలాగే రెండో విడతలోని 68 రోడ్లకు చెందిన 3,931 కి.మీ.లలో పీపీపీ విధానం అమలు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయనున్నారు. ఇందులో భాగంగానే సలహా సంస్థలను ఎంపిక చేసుకొని, నివేదిక రూపొందించేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఇందుకు నిధులు కూడా మంజూరు చేసింది. ఆయా రోడ్లలో ఎంత ట్రాఫిక్ ఉంటుంది? మున్ముందు ఎంత పెరిగే అవకాశం ఉంటుంది? ద్విచక్రవాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు కాకుండా ఇతర వాహనాలకు టోల్ ద్వారా ఎంత వసూలవుతుంది అనేవి అధ్యయనం చేయనుంది. అంతే కాకుండా గుత్తేదారుకు ప్రభుత్వం వయబిలిటీ గ్యాప్ కింద ఎంత చెల్లించాల్సి ఉంటుంది? అనేవి అధ్యయనం చేసి నివేదిక ఇవ్వనుంది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# షాద్ నగర్ ఫాంహౌస్ లో రాంగోపాల్ వర్మ ?

## ప్రకాష్ రాజ్ కోసం రంగంలోకి దిగిన ఏపీ పోలీసులు

## కమ్మదనం వద్ద ఓ ప్రముఖ నటుడి ఫామ్ హౌస్‌లో ఉన్నట్టు బోగట్టా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)
కాంట్రవర్సీలకు కేరాఫ్ అడ్రస్ అయిన ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఏపీ పోలీసులు చుక్కలు చూపిస్తున్నాడు. ఈ క్రమంలో గతంలో వ్యూహం సినిమా నేపథ్యంలో ఆయన చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఆయన సతీమణిపై వివాదాస్పదంగా పోస్టులు పెట్టిన ఘటనపై ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలులో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఒంగోలు నుంచి పోలీసులు ఇదివరకే హైదరాబాద్ కు చేరుకున్నారు. దీంతో రాంగోపాల్ వర్మ (ఆర్జీవీ) ఇంటి దగ్గర హైటెన్షన్ వాతావరణం నెలకోగా తాజాగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ చివర్లని కమ్మదనం గ్రామ పరిధిలో ఉన్న ఓ ప్రముఖ నటుడు ఫామ్ హౌస్‌లో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఉన్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. అంతేకాదు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పోలీసులు కమ్మదనంలోని ప్రముఖ నటుడి ఫామ్ హౌస్ వద్ద నిఘా పెట్టారని తెలుస్తుంది. గతంలోనే తమ ముందు హజరు కావాలని ఒంగోలు పోలీసులు. ఆర్జీవీ ఇంటికి వెళ్లి మరీ నోటీసులు జారీ చేశారు. కానీ ఆర్జీవీ మాత్రం.. తాను సినిమాల వల్ల బిజీగా ఉన్నానని, విచారణకు మరింత సమయం కావాలని తన లాయర్ తో పోలీసులకు రిక్వెస్ట్ లెటర్ ను పంపించారు. మరోవైపు రామ్ గోపాల్ వర్మ ఈ కేసులో అరెస్టు నుంచి తనకు స్టే ఇవ్వాలని కూడా ఏపీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అక్కడ కూడా ఆయనకు చుక్కెదురైంది. ఈ క్రమంలో నాలుగు రోజులు కావడంతో మళ్లీ తాజాగా ఒంగోలు పోలీసులు మద్దిపాడు ఎస్ఐ శివరామయ్య, నాగులప్పలపాడు ఎస్సై శ్రీకాంత్ బృందంతో మళ్లీ హైదరాబాద్ కు రావడం మాత్రం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు షాద్ నగర్ ప్రాంతంలోని ఫామ్ హౌస్ లో ఆయన తలదాచుకున్నట్లు తెలియడంతో ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్కడికి వచ్చారని మీడియా ప్రతినిధులు సైతం సంఘటన స్థలానికి చేరుకుని ఆరాధిస్తున్నారు. ఇప్పటికే ఇంకా సమయం కావాలని మరోసారి లాయర్ పోలీసులు రిక్వెస్ట్ లెటర్ అందించారని, అయిన కూడా పోలీసులు రావడం మాత్రం వార్తలలో నిలిచిందని సినీ రాజకీయ వర్గాలు అంటున్నారు. అయితే.. ఆర్జీవీ ఇంట్లో లేదని అక్కడి వాళ్లు చెప్పినట్లు సమాచారం. కానీ పోలీసులు మాత్రం పలు కొన్ని బృందాలుగా విడిపోయి.. కొంత మంది ఆర్జీవి ఇంటి దగ్గర, మరికొందరు అసలు ఆర్జీవీ ఎక్కడున్నారని కూడా విచారణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోని రాంగోపాల్ వర్మ కమ్మదనం ఫామ్ హౌస్ వద్ద తలదాచుకున్నట్లు తెలియడంతో పలువురు పోలీసులు ఆయన కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్టు తెలుస్తుంది. కొంత మంది మాత్రం ఆర్జీవి తన పరిచయస్తుల, ఫామ్ హౌస్ లో ఉన్నారని కూడా అంటున్నారు. దీంతో పోలీసులు ఆర్జీవిని అరెస్ట్ చేస్తారని వాదనలు గట్టిగా విన్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్జీవీ తరపు లాయర్ మాత్రం.. తాము ఆన్ లైన్ లో.. వీడియో మాధ్యమంలో విచారణకు హజరు అయ్యేందుకు సిద్దంగా ఉన్నామని చెప్పినట్లు తెలుస్తొంది. కానీ ప్రస్తుతం మాత్రం ఆర్జీవీ అరెస్ట్ కు పోలీసులు (తరువాయి 4లో...)



# వెలుగొండ ముంపు గ్రామాలకు మహర్దశ

పుచ్చకాయలపల్లి (కొండ) సుంకేసుల గ్రామాల మధ్య
తారు రోడ్డు నిర్మాణానికి రూ.51 లక్ష నిధులు మంజూరు
తీరనున్న నిర్వాసితుల రహదారి కష్టాలు
రోడ్డు పనులు ప్రారంభించిన యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిషన్ బాబు

4

# నీలా మెప్పు కోసం జగన్ కాళ్లు మొక్క లేదు

రాజశేఖర్ కుటుంబ సభ్యులైన విజయమ్మ, షర్మిల పై దుర్మార్గమైన పోస్టులు పెట్టే సమయంలో మీరు ఎక్కడికి వెళ్ళిపోయారు
సెగ్గి ఒప్పందంలో నా సంతకం లేదు
కేవలం క్యాబినెట్ ఆమోదానికి మాత్రమే సంతకం చేశా
చంద్రబాబును తిట్టలేదనే నెపంతో మాగుంటకు ఎంపీ సీటు ఇవ్వని పార్టీ వైసీపీ
ఎన్నికలకు ఏడాది ముందే పార్టీ నుంచి బయటికి పోవాలని నిర్ణయించుకున్నా
చెవిరెడ్డి విమర్శలు జగన్ మెప్పుకోసమే
మీడియా సమావేశంలో చెవిరెడ్డి పై ఫైర్ అయిన మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని

4

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, నవంబర్ 25)
చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నీలా జగన్ మెప్పుకోసం కాళ్లు మొక్కే సంస్కృతి నాది కాదని మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి వైసిపి ఒంగోలు పార్లమెంట్



# సొంత భవన నిర్మాణానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ శంఖుస్థాపన





(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 25)
పొదిలిలో అనేక సేవా కార్యక్రమాలలో నిరంతరం నిమగ్నమై అనేకమంది దాతల సహకారంతో పొదిలి పట్టణ ప్రముఖుల ఔదార్యంతో కుల,మతాలకు, ప్రాంతాలకు రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నేడు తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి సొంత భవన నిర్మాణానికి శంఖుస్థాపన నిర్వహించి, మరొక అడుగు ముందుకు వేసింది. ఇప్పటివరకు శ్రీ వాసవి షాపింగ్ కాంప్లెక్స్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తూ నేడు దాతల సహకారంతో పొదిలిలోని స్థానిక ఎస్వీకేపి డిగ్రీ కళాశాల ఎదురుగా స్వంత భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. పొదిలి పట్టణ ప్రముఖులు వెలిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ శ్రావణి తన దాతృత్వాన్ని చాటుకుని మూడు సెంట్ల స్థలాన్ని ఉచితంగా ఇవ్వగా మిగిలిన రెండు సెంట్లను సంస్థ నిధులతో కొనుగోలు చేసి శంఖుస్థాపన అనుకోగానే హైదారాబాద్‌లోని పొదిలికి చెందిన ప్రముఖ వ్యాపార స్తులు ఆవుల కృష్ణారెడ్డి, వారి సోదరులు భవనానికి సంబంధించిన పై ఫ్లోర్‌ను తమ సొంత ఖర్చుతో నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. (తరువాయి 4లో...)

# సకాలంలో రైతన్నలకు ఎరువులు



## జాప్యం లేకుండా పూడికతీత పనులు
## వేగవంతంగా కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
## విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 25)
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బల్లికురువ మండలంలో పర్యటించారు. స్థానికంగా ఉన్న ఎంఆర్ఓ కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల నుంచి (తరువాయి 4లో...)

తహశీల్దార్ అల్లారి బాలకిశోర్ నేతృత్వంలో
నడిరోడ్డు నుండి వైద్యశాలకు తరలింపు
వైద్యసేవల అనంతరం కురిచేడులోని వీరయ్యపాలెం కరుణా వృద్ధాశ్రమంలో చేర్చిన వైనం

# నడి రోడ్డుపై నుంచి ఆశ్రమానికి అనాధ అవ్వ

షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌చార్జి, నవంబర్ 25)
జాతీయ రహదారి వెంబడి గల ఆంజేనేయ స్వామి గుడి ప్రక్కన గోప్యంగా ఓ ముదుసలి అవ్వను ఆమె కుటుంబ సభ్యులు వదిలి వెళ్ళిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. మల, మూత్రాలు విసర్జించి,మాటలు రాని మూగరోధనతో విలపిస్తున్న ఆ ముదుసలి అవ్వ దుర్భర పరిస్థితి పై సోమవారం షణ్ముఖ వెలుగు దినపత్రికలో "ఈ అవ్వకు దిక్కెవరు" శీర్షికతో కథనం ప్రచురిమతమైంది. కథనం పై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సైతం స్పందించి తన ఎక్స్ లో పోస్ట్ కూడా చేశారు. మానవత్వం పరిమళించిన స్థానిక తహశీల్దార్ అల్లారి బాలకిశోర్ విషయం తెలుసుకుని ఉదయం నుండి దాదాపు అయిదు గంటలు




# వెలుగొండ ముంపు గ్రామాలకు మహర్దశ



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 25)

గత పది సంవత్సరాల నుండి శ్రీ పోల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ నిర్వాసితుల ముంపు గ్రామాలైనటువంటి సుంకేసుల, కలనుతుల, గుండంచర్ల రహదారి వర్షాలకు అధిక వాహనాలు తిరుగుటం వల్ల రోడ్డు దెబ్బతిన్న పరిస్థితి నెలకొంది. రెండు పర్యాయాలు ప్రభుత్వాలు మారిన నిర్వాసితుల కష్టాలు పట్టించుకున్న నాయకుడే లేదని ముంపు గ్రామ ప్రజలు అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న పరిస్థితి లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం వల్ల టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు మరియు గుండంచర్ల సర్పంచి రామకృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ అనుముల ప్రసాదు, మాజీ సర్పంచి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, కలసి అక్టోబర్ నెలలో యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎలక్షన్ బాబు దృష్టికి తీసుకు వెళ్లడంతో తక్షణమే స్పందించి. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడి తక్షణమే రూ.51 లక్షలు మంజూరు చేపించారు. ఎరిక్షన్ బాబు గుండంచర్ల, కలనూతల, సుంకేసుల గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఏళ్ల తరబడి బండరాళ్లు తేలిన వెలుగొండ ప్రభావిత గ్రామాల రోడ్డుకు రూ.51 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించిన ఎరిక్షన్ బాబు.మార్కాపురం నుండి గుండంచర్ల, కలనూతల, సుంకేసుల గ్రామాలకు వెళ్లే రహదారి గుంతలమయమై రాళ్లు తేలాయి. ఇటీవల ఈ రహదారిని సందర్శించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గారికి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారికి 3 గ్రామాల ప్రజలు రోడ్డు సమస్యను వివరించారు. దీంతో స్పందించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా గారు 50 లక్షల రూపాయలతో రోడ్డు మంజూరు చేయించారు. దీంతో సోమవారం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు రోడ్డు పనులను ప్రారంభించారు. ఏళ్ల తరబడి జగన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన వైసీపీ నాయకులు రోడ్డు సమస్యను గాలికి వదిలేశారని, టీడీపీ ప్రభుత్వం రాగానే ఈ రోడ్డుకు మోక్షం కలిగిందన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కలెక్టర్ తమీమ్ అన్సారియా, టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకి టిడిపి నాయకులు గొట్టం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఆకుమల శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ కాశయ్య, అనుముల వెంకటేశ్వర్లు, పాముల పోల్రాజు, చంద్రశేఖరు కాశీరావు, గ్రామాల ప్రజలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# సకాలంలో రైతన్నలకు ఎరువులు




అందుకున్న అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమైన మంత్రి రైతులకు ఎరువులు అందజేయడంలో ఎలాంటి జాప్యం చేయవద్దని తెలిపారు. దీనితోపాటు ఎప్పటికప్పుడు నియోజకవర్గంలో రైతులు ఎలాంటి పంటలు వేస్తున్నారు. అనేది పరిశీలించి క్రాప్ ఇన్సురెన్స్‌ను చేయాలని సూచించారు. కాలువల్లో పూడికతీత పనులపై మంత్రి గొట్టిపాటి అడిగి తెలుసుకన్నారు. గత ఐదేళ్లుగా కాలువ పూడికతీతపై ప్రభుత్వం దృష్టి సారించలేదని అన్నారు. రైతాంగ సమస్యలను దృష్టిలో ఉంచుకొని తాము అధికారంలోకి వచ్చిన తరువాత సొంత నిధులతో కాలువలో పూడిక తీత పనులు ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులు నరకం చూశారని, ఎక్కడా కాలువలకు పూడికతీత పనులు చేయడం గాని, రైతులకు వ్యవసాయ అవసరాలలో ప్రభుత్వపరమైన సాయం అందించడంలో గాని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. మంత్రి గొట్టిపాటి పర్యటన స్థానిక రైతాంగంతో పాటు ప్రజల్లోనూ నూతన ఉత్సాహాన్నినింపింది. వివిధ వర్గాల వారు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా అక్కడికక్కడే స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కారం దిశగా ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన సమస్యలతో పాటు పాత కరెంట్ స్తంభాలు, ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్ల సమస్యలను, పలువురు రైతులు మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకురాగా ప్రమాదకరంగా ఉన్న వాటిని వెంటనే మార్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొత్త విద్యుత్ కనెక్షన్లను కూడా త్వరగా లబ్దిదారులకు వచ్చే విధంగా చూడాలని సంబంధిత యంత్రాంగానికి సూచించారు. ఈ సందర్భంగా తన దృష్టికి వచ్చిన పలు సమస్యలపై.. మంత్రి మాట్లాడుతూ ప్రతి ఎకరానికి సాగునీటితో పాటు ప్రతి ఇంటికీ తాగునీటిని అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, పారిశుధ్య సమస్యలూ పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అదే విధంగా బల్లికురవ లో నూతన అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. 104, 108 సర్వీసులకు సంబంధించిన సిబ్బందికి వైసీపీ ప్రభుత్వంలోని ఏజెన్సీ గత కొంతకాలంగా జీతాలు అందించడం లేదని బాధితులు కొందరు మంత్రికి చెప్పారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్రుష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామాల్లో పలువురిని ఆర్థికంగా ఆదుకునే ఉపాధి హామీ పనులు ఏ విధంగా జరుగుతున్నాయో కూడా మంత్రి గొట్టిపాటి రవికుమార్ వాకబు చేశారు. మంత్రి స్వయంగా పలు విషయాలను పరిశీలించడంతో పాటు సమస్యల పరిష్కారానికి తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# షాద్ నగర్ ఫాంహౌస్ లో రాంగోపాల్ వర్మ ?

అన్ని విధాలుగా రంగం సిద్ధం చేసుకుని వచ్చారని కూడా వార్తలు విన్పిస్తున్నాయి. ప్రస్తుతం షాద్ నగర్ ఇలాకాలో ప్రముఖ నటుడి వ్యవసాయ క్షేత్రంలో తలదాచుకున్న వార్తల నేపథ్యంలో పోలీసులు ఇక్కడికి విచారణ నిమిత్తం వచ్చినట్లు తెలుస్తోంది.

# నడి రోడ్డుపై నుంచి ఆశ్రమానికి అనాధ అవ్వ



కుమారుడిలా తపించి సేవలందించారు. రోడ్డు మీద నిర్జీవంగా పడివున్న ఆ అనాధ అవ్వను ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యశాల సూపరింటెంట్ దేవరాయాదిత్య సహకారంతో వైద్య సేవలు అందించారు. అనంతరం మనం రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షులు సయ్యద్ షాబీర్ హుసేన్, యస్‌యస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు కంచిబాల సుబ్రమణ్యం సహాయ సహాకారాలతో, కురిచేడు మండలం పడమర వీరాయపాలెంలోని కరుణా ఆనాధ వృద్ధుల ఆశ్రమంలో చేర్చేందుకు సిద్దమయ్యారు. కరుణా ఆనాధ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు కాశయ్యను సంప్రదించి ఆయనను యర్రగొండపాలెం పిలిపించి, స్థానిక తహశీల్దారు అల్లూరి బాలకిశోర్, వైద్యశాల సూపరింటెంట్ యాదిత్య, సంస్థ సభ్యుల సమక్షంలో ఆ అనాధ అవ్వను ఆశ్రమానికి అప్పగించారు. ఈ సందర్భంగా తహశీల్దారు అల్లూరి బాలకిశోర్ మాట్లాడుతు వృద్ధాప్యంలో తల్లి దండ్రులను భారంగా చూడకూడదని, మన బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో విఆర్ఓ దానం, విఆర్ఓ యల్లయ్య, ముస్లీం యూత్ సొసైటి అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, విజయ్ ఫౌండేషన్ అధ్యక్షులు సంద్రపాటి విజయ్ కుమార్, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.


వెలుగు

ఈ తల్లికి దిక్కెవరు

మానవత్వం మరిచి కన్నతల్లిని వదిలి వేసిన కుటుంబ సభ్యులు
చలికి అల్లాడుతున్న మాతృమూర్తి
ఈ తల్లి చిరునామా ఎక్కడ...?


Lokesh Nara
@naralokesh

Heartbreaking to see these visuals. We will work with the authorities to provide her with food and shelter immediately.
@OfficeofNL

# నీలా మెప్పు కోసం జగన్ కాళ్లు మొక్క లేదు

నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పై ఫైర్ అయ్యారు. హైదరాబాదులోని బాలినేని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలినేని మాట్లాడుతూ సెగ్గి ఒప్పందంలో తనకి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఒప్పందంపై తన సంతకం కూడా లేదన్నారు. కేవలం క్యాబినెట్ ఆమోదానికి మాత్రమే తన డిజిటల్ సిగ్నేచర్ ని వినియోగించామన్నారు. జగన్ ఎవరి మాట వినే వ్యక్తి కాదన్నారు. విద్యుత్‌శాఖ మంత్రి అయిన తనతో కనీసం చర్చించ కుండా సెగ్గి ఒప్పందాన్ని ఆమోదించారన్నారు. తనకు రాజకీయ బిక్ష పెట్టింది వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని, అతనిపై తనకి ఎల్లవేళలా కృతజ్ఞతా భావం ఉంటుందని జనసేన పార్టీలోకి చేరకముందే పవన్ కళ్యాణ్‌కు చెప్పానని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబం అంటే జగన్ ఒక్కడే కాదన్నారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులైన విజయమ్మను, షర్మిలమ్మ పై సోషల్ మీడియాలో అత్యంత నీచమైన పోస్టులు పెట్టే సమయంలో ఈ నాయకులంతా ఎక్కడికి పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకొని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజశేఖర్‌రెడ్డి పై ఉన్న గౌరవంతో వైసీపీలో చేరి సొంత డబ్బులతో బై ఎలక్షన్లలో గెలిచాను అన్నారు. చంద్రబాబు కోసమో, పవన్ కళ్యాణ్ కోసమో, ఎమ్మెల్సీ పదవి కోసమో నా స్థాయిని తగ్గించు కునే స్థితిలో నేను లేనని అన్నారు. కేవలం చంద్రబాబునాయుడును తిట్టలేదనే నెపంతో మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఎంపీ సీటు ఇవ్వని పార్టీ వైసీపీ అన్నారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి టిడిపిలో ఉన్నప్పుడు జగన్ను విమర్శించలేదని గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికలలో ఓడిపోయిన తర్వాత వైసిపి పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి జగన్ తనను ఆహ్వానించారన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ఆర్థికంగా, రాజకీయంగా చాలా కోల్పోయానని, తాను జిల్లా అధ్యక్ష పదవి చేసే స్థితిలో తాను లేనని సున్నితంగా తిరస్కరించానన్నారు. నీవు లేకపోతే ఆ పదవిని చెవిరెడ్డికిస్తానని జగన్ పేర్కొన్నారు అన్నారు. చిత్తూరు నుండి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కోసం చెవిరెడ్డిని తీసుకురాటం తనకు ఇష్టం లేదన్నారు. జిల్లాలో ఆ స్థాయి నాయకులు లేదా అని ప్రశ్నించారు. జిల్లా రీజనల్ కోఆర్డినేటర్‌గా ఎన్నికైన మిథున్ రెడ్డిని సైతం చెవిరెడ్డికి ఇష్టం లేదనే నెపంతో తొలగించాలన్నారు. జగన్ తర్వాత ఆ స్థాయిలో చెవిరెడ్డి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారన్నారు. చెవిరెడ్డి విమర్శలు అన్ని జగన్ మెప్పు కోసమేనని అన్నారు. తనపై అడ్డగోలుగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు.

# శ్రీ సిద్దేశ్వర ఆలయంలో ఘనంగా పూజలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 25)

సైదాపురం సమీపంలో కొలువై ఉన్న సిద్దలకోనలో శ్రీ సిద్దేశ్వర స్వామి వార్లకు కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళలు విరివిగా పాల్గొని కార్తీక దీపాలు వెలిగించారు. భక్తులు పాల్గొని స్వామి వార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలుస్వీ కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉభయ దాతలుగా క్రిష్ణయ్య,కామేశ్వరి,హర్ష,రజిత, కిషోర్,హరిత వ్యవహరించారు.

# ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 25)

మండలంలోని తురిమెళ్ళ గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని వీరభద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికి, పూలమాల శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాదా సుభద్ర, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, గ్రామ నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఒంగోలు రూరల్ యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల పరిశీలకులుగా ఎన్.చిన్న స్వామి(జిల్లా కోశాధికారి), ఎస్వీ కొండారెడ్డి పర్యవేక్షించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులందరూ పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. యుటిఎఫ్ రూరల్ అధ్యక్షులుగా దార్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా కె వీరనారాయణ, సహధ్యక్షురాలు యం సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శిగా బి. సోమసుందర్రావు మరియు జిల్లా కౌన్సిలర్లుగా ఎన్ రాజేశ్వరి, ఆర్ నారాయణ, కోశాధికారిగా ఎం వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సొంత భవన నిర్మాణానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ శంఖుస్థాపన



అనుకున్నదే తడవుగా ఈరోజు శంఖుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆవుల కృష్ణారెడ్డి తల్లిదండ్రులు ఆవుల వేంకట సుబ్బయ్య తిరుపతమ్మ మరియు శ్రావణి వెంకటేశ్వర్లు వారి సతీమణి



విజయ గౌరి చేతుల మీదుగా ఘనంగా శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విచ్చేసిన సభ్యులు దాదాపు భారీ విరాళాలు అందచేశారు. అనంతరం వచ్చినవారికి చక్కని విందు భోజనాలు ఏర్పాటు చేశారు. మానవత వారు



కుల, మతాలకు అతీతంగా హిందూ, క్రైస్తవ, ముస్లిం, మత చారాల ప్రకారం ప్రార్థనలను చేయించడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో దాతలు, మానవత కమిటీ సభ్యులు, డైరెక్టర్లు ప్రజలు సంస్థ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించాలి

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 25)

జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూముల సర్వే, రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువ శాతంలో వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సమగ్ర జన గణ తోపాటు కుల గణన కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ కేశన శంకర్రావు జిల్లా కలెక్టర్ కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ముత్తుకూరు మండలం నేలటూరు ఏపీ జెన్ కో యాష్ పాండ్ బాధితులు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ బాధితులకు నష్టపరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వింజమూరు మండలంలో భూ ఆక్రమణలు యదేచ్ఛగా జరుగుతున్నాయని, 200 కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ భూములను ఒకే కుటుంబం రాజకీయ పలుకుబడిని అడ్డం పెట్టుకొని తమ స్వాధీనంలో ఉంచుకుందని, అధికారులు ఎవరూ కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకొచ్చినట్లు అర్జీదారుడు గురిజాల భాస్కర్ తెలిపారు. ఎక్కువగా భూ సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 280 అర్జీలను ప్రజలు అందజేశారు. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. అల్పపీడనం ప్రభావం నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. జిల్లా అధికారులు తమ సిబ్బందితో సహాయ చర్యల్లో పాల్గొనటానికి ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని ఆయన తెలియజేశారు. జిల్లాలో



అత్యవసర సహాయం కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. టోల్ ఫ్రీ నెంబర్ 0861-2331261 కు ప్రజలు సహాయం కొరకు ఫోన్ చేయవచ్చునని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజా కుమారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, జిల్లావ్యవసాయ అధికారి సత్యవాణి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఎస్.ఇ అశోక్, గ్రామీణ నీటి సరఫరా శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ డి.వెంకటరమణ, గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్,జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 25)

అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. చివరి కార్తీక సోమవారం కావడంతో ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో ప్రసాద(పులిహోర)పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈఓ వాసు బాబు, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ కరిముల్లా ముత్తంశెట్టి అశోక్, మౌలాలి, అబ్దుల్లా, మేకల ఆదినారాయణ, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేస్తాం

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 81 ఫిర్యాదులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు, స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి సమస్యలను ధైర్యంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ప్రజలు వినతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్ శ్రీకాంత్ బాబు, మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై రజియా సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు ప్రసాదం పంపిణీ చేసిన ఎంపిటిసి సభ్యులు ఆకుపాటి





(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 25)

శ్రీవల్లి సమేత భుజంగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం ఆకుపాటి కుటుంబం భక్తులకు కార్తీక సోమవారం చివరివారం అయినటువంటి రోజున భక్తులకి ప్రసాదం పంపిణీ చేయడం ఎంతో ఆనందదాయకమని ఆకుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నీరుకట్టు నాయబ్ రసూల్, పుప్పాల రామ్మూర్తి, గాడి మాల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 250 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

### సిఐ శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 25)

యర్రగొండపాలెం ప్రోహిబిషన్, ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పొలంలో సోమవారం దాడులు నిర్వహించారు. రేగులపల్లి గ్రామం బిల్లగొండి అటవీ ప్రాంతంలో మూడు ప్లాస్టిక్ డ్రమ్ములు ఉన్న 250 లీటర్ల బెల్లం ఊటను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలపై హింసను అరికట్టాలి

### ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 25)

మహిళలపై జరిగే హింసను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కనిగిరి డివిజన్ ఆర్డీవో కేశవర్దన్ రెడ్డి సూచించారు. అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం పోలీస్ శాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ,గుడ్ హెల్ప్ ఎన్ జి ఓ ఆధ్వర్యంలో కనిగిరి డివిజన్ కార్యాలయంలో అవగాహనా సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఆర్.డి.ఓ కేశవర్దన్ రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలమైన మహిళా మూర్తిని గౌరవించుకోవాల్సిన అవసరం సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మహిళా రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు తెచ్చినా అనేక చోట్ల లైంగిక వేధింపులు, అత్యాచార ఘటనలు జరగడం బాధాకరమన్నారు. మహిళా హింస నివారణపై పురుషులతో పాటు గృహహింస ను అరికట్టడానికి మహిళలకు అవగాహనా సదస్సులు నిర్వహిస్తే మరిన్ని మంచి ఫలితాలు వస్తాయన్నారు.మహిళా సాధికారత,బాల్య వివాహల నిర్మూలన, మహిళా చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించేందుకు మరింత కృషి జరగాల్సిన అవసరం ఉందన్నారు.కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, సీడీపీఓ సరోజిని మాట్లాడుతూ వేధింపులు, హింసకు బలౌతున్న మహిళలు నిర్భయంగా ముందుకు వచ్చి మహిళల రక్షణకు నిర్దేశించిన విభాగాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కనిగిరి సి.ఐ ఖాజావలి మాట్లాడుతూ గృహహింస, లైంగిక వేధింపులు, లింగ వివక్ష సైబర్ బాధితులు పోలీస్ ఫోన్ 100,అత్యవసర సమీకృత ఫోన్ నెంబర్ 112 కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. మహిళలు, బాలికల పై జరుగుతున్న హింస, దోపిడీ, అత్యాచారాలు, లైంగిక వేధింపులను వ్యతిరేకిస్తూ మహిళా హక్కుల పరిరక్షణ, సాధికారతకు భరోసాగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ సుమతి మల్లేశ్వరి, ధనలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్, జి ఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్ కరాటి మాస్టర్ రాజేష్, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి

### సిపిఎం నాయకులు గుమ్మ బాలనాగయ్య



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 25)

వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి అన్ని సిపిఎం నాయకులు గుమ్మ బాలనాగయ్య డిమాండ్ చేశారు. విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మార్కాపురం మండలంలోని శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని, నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీని అమలు చేయాలని, కటాపుడేటను నేటి వరకు పొడిగించాలని, సిపిఎం మహాసభలు తీర్మానం చేశారు. మార్కాపురం గుండ్లకమ్మ పరిసర ప్రాంత గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ వెంటనే అమలు చేయాలని కోరారు, మండలంలో భూమిలేని పేదలకు, వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ భూమిని పంచాలని డిమాండ్ చేశారు. మిర్చి కొనుగోలు కేంద్రాన్ని మార్కాపురం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. గజ్జలకొండలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ని గజ్జలకొండలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ని ఏర్పాటు చేయాలని , తర్లపాడు రైల్వేస్టేషన్లో అన్ని ట్రైన్లను ఆపాలని, మార్కాపురం ప్రాంతంలో గొర్రెలు మేకల పెంపకం దారులపై ఫారెస్ట్ అధికారులు చేస్తున్న దాడుల్లో వెంటనే ఆపాలని మహాసభ తీర్మానం చేసింది. మండలంలోని అన్ని గ్రామాలలో దళితులకు స్మశాన స్థలాలను కేటాయించాలని మహాసభలో తీర్మానం చేయడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ మండల కార్యదర్శిగా గుమ్మ బాలనాగయ్య, కమిటీ సభ్యులుగా తురక ఏడుకొండలు, మురికిపూడి బాల శేషయ్య, జమ్మల నాగరాజు, గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పేట్ల లక్ష్మయ్య, వేరువ పాపిరెడ్డి కమిటీ ఏర్పడినది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగ చైత్ర జన్మదిన వేడుకలో దారపనేని




(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 25)

మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ పరిధిలోని పోతవరం గ్రామ వాస్తవ్యులు చెనికల ఆవులయ్య, నారాయణమ్మ మనవరాలు, తాతయ్య జంపా శ్రీను, అమ్మమ్మ తిరుపతమ్మల మనవరాలు చెనికల నాగార్జున ధర్మపత్ని లక్ష్మి దంపతుల కుమార్తె నాగచైత్ర మొదటి జన్మదిన వేడుకలు విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ పాల్గొని చిరంజీవి నాగ చైత్ర ను అక్షింతలతో ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, వెంగమ్మ, చెనికల చిన్న మాల కొండయ్య, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, వెంకటయ్య, మానం మల్లికార్జునరావు, బొడ్డు సుధాకర్, చెనికల రామయ్య రామయ్య, మాధవ, రమణ, మనోజ్, మహేష్, శివకృష్ణ, రవి, సురేష్, వెంకటరత్నం సమస్త చెనికల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని చిరంజీవి నాగ చైత్ర ను అక్షింతలతో ఆశీర్వదించారు.

## అంతర్ జిల్లా నేరస్థుడు అరెస్ట్

### ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 25)

మండల కేంద్రమైన ఉలవపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె అంకమ్మ సోమవారం చీరాలలోని ఈపూరుపాలెంకు చెందిన అంతర్ జిల్లా నేరస్తుడు కుంజా దుర్గాప్రసాద్ అలివయస్ గణను అరెస్టు చేశారు. సదరు నేరస్థుడు గతంలో ఉలవపాడు పోలీస్ స్టేషన్ నందు నమోదైన దొంగతనం కేసులో సుమారు రెండు సంవత్సరముల నుండి జాడ తెలియకుండా తిరుగుతున్నాడన్నారు. ఎస్ఐ ఎంతో చాకచక్యంగా నేరస్తుడిని సోమవారం అరెస్టు చేశారు. హైవేల పై ఆగి ఉన్న లారీలను టార్గెట్ చేసి సదరు లారీ డ్రైవర్ నిద్రించు సమయంలో వారి వద్ద సెల్ఫోను, నగదును దొంగలించడం చేసేవారన్నారు. అంతేగాక సదరు కుంజా దుర్గాప్రసాద్ పై వివిధ రకాల దొంగతనం కేసులు పలు పోలీస్ స్టేషన్లో నమోదు అయినట్లు తెలిపారు.

## షైక్ షారుక్ బాబు వివాహ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి దద్దాల





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 25)

సోమవారం పట్టణంలోని షాదీఖానలో షైక్ హనీఫ్ కుమారుడు షైక్ షారుక్ బాబు వివాహ వేడుకలో వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పెద్ద ఇస్మాయిల్, చిన్న ఖాసీంషా,షైక్ మాదర్ వలి, ఆదాంషా,అబ్బాస్,ఖాదర్ వలి,సిద్ధిక్, మహబూబ్ బాషా,కో-ఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు కలెక్టరేట్ ఆవరణలో బాలయ్య ఆత్మహత్యా ప్రయత్నం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 25)



నెల్లూరు కలెక్టరేట్ ఆవరణలో వెంగయ్యశెట్టి బాలయ్య పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. కావలి బుడంగుంటలో వైసీపీ నేతలు అరాచకం సృష్టిస్తున్నారని ఆరోరించాడు. వైసీపీ నేతలు మారుమూడి కృష్ణమూర్తి, హరిబాబు, వీఆర్ఏలు భాస్కర్, వెంకయ్యలు తీవ్ర వేధింపులకి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. 2007లో తనకి ఇళ్ల స్థలం పట్టా ఇవ్వగా, ఇళ్లు నిర్మించుకుంటే తమదంటున్నారంటూ రోధన వెళ్లబోశాడు. అయిదేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం చేయడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్త పరిచాడు.

# మ్యాపింగ్, జియోట్యాగింగ్ లక్ష్యాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

ప్రభుత్వం నిర్దేశించిన మ్యాపింగ్, జియోట్యాగింగ్ లక్ష్యాన్ని ఈ నెలాఖరులోగా ఖచ్చితంగా వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని పూర్తిగా ఈ విధులకే పరిమితం చేయాలని మున్సిపల్ కమిషనర్లను, ఎం.పి.డి.ఓ.లను ఆమె ఆదేశించారు. సోమవారం ఆమె ప్రకాశం భవనం నుంచి డివిజనల్, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని ప్రతి ఇంటినీ ఫోటో తీసి జియోట్యాగింగ్ చేయాలని, అందరి బ్యాంకు ఖాతాలను ఎన్.పి.సి.ఐ. తో మ్యాపింగ్ చేయాలని, హౌస్ హెూల్డ్ క్లస్టర్లను ఆయా హాబిటేషన్లు, గ్రామ పంచాయితీలు, రెవెన్యూ గ్రామాలతో మ్యాపింగ్ చేయాలని, హౌస్ హెూల్డ్ డేటాబేస్లో లేని వారి వివరాలను కూడా పొందుపరచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ లక్ష్యసాధనలో ప్రకాశం జిల్లా ఏమాత్రం వెనుకబడినా సహించబోనని, సచివాలయ సిబ్బంది ఈ దిశగా పూర్తిస్థాయిలో విధులు నిర్వహించేలాగా పర్యవేక్షించాలని అధికారులను ఆమె ఆదేశించారు. సచివాలయ సిబ్బంది అందరూ వంద శాతం బయోమెట్రిక్ హాజరు వేసేలా చూడాలని, విధులపై ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంవహిస్తూ దీర్ఘకాలిక సెలవులు పెట్టిన వారిపై దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సిబ్బందిపై సమగ్ర పర్యవేక్షణ లేకపోతే ఎం.పి.డి.ఓ.లు, కమిషనర్ల పై తాను చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. బ్యాంకు ఖాతాల ఎన్.పి.సి.ఐ. అనుసంధానం గ్రామాల్లోని పోస్టాఫీసుల్లో కూడా చేసుకోవచ్చనే విషయంపై అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన వివరాలను వెక్టార్ కంట్రోల్ హైజిన్ యాప్లో సమగ్రంగా నమోదు చేయాలని చెప్పారు. పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఈ.ఓ.పి.ఆర్.డి.లకు నోటీసులు జారీ చేస్తానని కలెక్టర్ హెచ్చరించారు. గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం (సి.ఎం.ఓ) నుంచి వచ్చే రిఫరల్ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి తగిన ఎండార్స్మెంట్ ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కోర్టు కేసుల విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో అవసరమైన కౌంటర్లు, రివ్యూ పిటిషన్లు, వకాలత్తు సమర్పించాలని చెప్పారు. అంగన్వాడీలలో టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను డిసెంబరు 10 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని కలెక్టర్ చెప్పారు. మండల స్థాయిలో సంబంధిత శాఖల ఇంజినీర్లు ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని




ఆమె ఆదేశించారు. మంచినీటి ట్యాంకర్లకు బిల్లుల చెల్లింపు, తదుపరి చర్యలకు వాటర్ ఆడిట్ కీలకమైనందున సంబంధి త రిపోర్టులను మండలాల వారీగా సత్వరమే తనకు పంపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధిహామీ పనులు, గృహ నిర్మాణము, గ్రామీణ నీటి సరఫరాపైనా కలెక్టర్ సమీక్షించారు. ఆయా పనులలో స్పష్టమైన పురోగతి కన్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డి.ఆర్.ఓ. బి.చినఓబులేసు, సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, జడ్పీ సి.ఈ.ఓ. చిరంజీవి, డి.పి.ఓ. జి. వెంకటనాయుడు, హౌసింగ్ పి.డి. పి.శ్రీనివాస ప్రసాద్, ఐ.సి.డి.ఎస్.పి.డి. మాధురి, డి.ఎం.హెచ్.ఓ. పద్మజ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, భూగర్భ జల వనరుల శాఖ డి.డి. విద్యాసాగర్, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, దివ్యాంగ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, డ్వామా పి.డి. జోసఫ్ కుమార్, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బేబీరాణి, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, కనిగిరి

# 18 మందికి 15లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

## అందించిన ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 18 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.15,06,034 లను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్రావు సోమవారం తన పార్టీ కార్యాలయంలో బాధితులకు అందించారు. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నవారికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. నియోజకవర్గ పరిధిలోని 18మంది గురించి స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్దన్రావు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రిలీఫ్ ఫండ్ చెక్కులు వచ్చేలా చూశారు. ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో చికిత్స చేయించుకున్న లబ్దిదారులకు దామచర్ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించారు. ఇంత త్వరగా తమకు రిలీఫ్ ఫండ్ వస్తుందని అనుకోలేదని, త్వరితగతిన వచ్చేందుకు సహాయపడిన శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావుకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఒంగోలు నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, కార్పొరేటర్ వేమూరి మాలాద్రి, బండారు మదన్, పప్పు శ్రీనివాసరావు, నాయకులు శ్రీరామమూర్తి, పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ 75వ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

## మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, నవంబర్ 25)

ఈ నెల 25వ తేదీన మంగళవారం నాడు సింగరాయకొండ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించి 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కొండపి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు పార్టీ శ్రేణులకు మాజీ మంత్రివర్యులు కొండపి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమరయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ సోమవారం నాడు ఒక ప్రకటన ద్వారా తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు ఆహ్వానితులేనని ఆయన తెలియజేశారు ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం పాత్ర ప్రాముఖ్యతను గురించి వివరించడంతో పాటుగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై దాడులు అక్రమ కేసులతో పాటు ప్రశ్నించే గొంతులను నొక్కడంతో రాజ్యాంగం ఉల్లంఘనకు పాల్పడుతున్న విధానాలపై మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఈ కార్యక్రమంలో మాట్లాడబోతున్నట్లు ఆయన ఒక ప్రకటన ద్వారా తెలిపారు ఏది ఏమైనప్పటికీ మంగళవారం నాడు సింగరాయకొండ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన గజమాలతో ఘనంగా సత్కరించిన తర్వాత ప్రజలను ఉద్దేశించి మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రసంగించబోతున్నట్లు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలి

## కమిషనర్కు వినతి పత్రం అందజేత





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యలు పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలంటూ ఆఫీసు వద్ద ధర్నా చేపట్టారు. కార్మికులు. అనంతరం కమిషనర్కు వినతి పత్రం అందించారు. ఒంగోలు నగర కార్పొరేషన్ నందు వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులకు ఐదు నెలల నుండి వేతనాలు విడుదల చేయాలని, స్థానిక సంస్థలు పరిష్కరించాలని ఒంగోలు దగ్గర కార్పొరేషన్ ఉందా యూనియన్ ఒంగోలు నగర్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ నగర్ కార్యదర్శి తేల విజయ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒంగోలు నగరం కార్పొరేషన్ లో ఔట్సోర్సింగ్ ఆప్కాస్ పారిశుధ్యం ఇంజనీరింగ్ క్లబ్ విద్యుత్తు లైట్ వివిధ సెక్షన్ల పని చేస్తున్న కార్మికులకు ఐదు నెలలు రెండు నెలలు వేతన బకాలు ఉన్నాయి అన్నారు. విధులు నిర్వహించి పనులు చేసి వేతనాలు అందక అల్లా రామచంద్రా అంటూ ఈరోజు మున్సిపల్ కార్యాలయం వద్దకు వేతనాల కోసం ధర్నా చేయటమంటే ఇక్కడున్న అధికారుల నిర్లక్ష్యం కారణమని అన్నారు. కోవిడ్ పారిశుద్ధ్య కార్మికులకు ఐదు నెలలు పూర్తికావస్తున్న నేటికీ వేతనాలు అందలేదు ఆప్కాస్ లో పరిస్థితి కార్మికులకు రెండు నెల్లు వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. 2024 ఏప్రిల్ నెల మెడికల్ అలవెన్స్ అలానే ఉందన్నారు. కార్మికులకు సమస్యలు పరిష్కరించడంలో ఇప్పుడున్న ప్రజాప్రతినిలో అధికారులు నిర్లక్ష్యం కోరుతున్నారు. వెంటనే సమస్యలు పరిష్కారం చూపాలని లేని పక్షంలో మెరుపు సములోకి కార్మికులు అందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు . యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు టి.మహేష్ మాట్లాడుతూ కార్మికులకు పిఎఫ్ రికార్డు , ఈఎస్ఐ గుర్తింపు కార్డులు పదే పదే చెప్పిన కూడా పట్టించుకోవట్లేదన్నారు. కార్మికులకు విధులు నిర్మించమని చెబుతున్నారు. కానీ పనిముట్లు సేఫ్టీ మెటీరియల్ అందచేయట్లేదన్నారు. చనిపోయిన కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని , ప్రభుత్వం వైపు ప్రకటించిన నష్టపరిహారం రెండు లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, రాజకీయ కక్ష సాధింపులు భాగంగానే ఈరోజు ఒంగోలులో మేస్త్రిగా పనిచేస్తున్న కార్మికుల్ని విధులు ఆపటం రెండు నెలల నుంచి మాస్టర్ ఆపి వేతనాలు పెట్టలేదు తెలియజేశారు. వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేనిపక్షంలో కార్మికులందరూ మేస్త్రి పోరాటానికి మద్దతుగా ఉంటారని తెలిపారు. స్థానిక సమస్యలపై ధర్నా అనంతరం కార్మికులు ఉమ్మడిగా వెళ్లి వినత పత్రం ఇవ్వడం జరిగింది కమిషనర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక సమస్యలు పరిష్కారానికి ఎం.హెచ్.ఓ మనోహర్ రెడ్డి ,ఎస్. ఎస్ పిచ్చయ్యతో కమిటీ వేసి స్థానిక సమస్యలు 15 రోజుల్లో పరిష్కారం చూపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు కె సామ్రాజ్యం , కేర శ్రీనివాసరావు, యూనియన్ నగర అధ్యక్షులు జి నరసింహ, యు రత్నుమారి, కే వెంకటేశ్వర్లు ,ఆర్ శ్రీనివాసరావు,యు బాబు, ఏ రవి ,దివ్య ,వంశీ ,భారతి జేమ్స్ కే ఆదినారాయణ, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎం గోపి, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ, ఎఐటియుసిలతో అతనికి సంబంధం లేదు

## స్పష్టం చేసిన గిద్దలూరు సిపిఐ నాయకులు




(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 25)

ఇటీవల కాలంలో వెలుగు ఆఫీసులో అవినీతి జరుగుతుందని సమాఖ్య ఎన్నికలు సక్రమంగా జరగట్లేదని సంబంధిత కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వీడియోలు పెట్టి, పత్రికా ప్రకటనలు ఇస్తున్న కంభంకు చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి షేక్ మహమ్మద్ ఇబ్రహీంకు గత మూడు సంవత్సరాల కాలంగా కనీసం సభ్యత్వం కూడా లేదని గిద్దలూరు నియోజకవర్గ సిపిఐ పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం కంభం వెలుగు ఆఫీసుకు వచ్చిన సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఇబ్రహీం ఇచ్చే ప్రకటనలకు సిపిఐ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసారు. పార్టీకి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రకటనలు ఇష్తున్న ఇబ్రహీం వైఖరిని ఖండిస్తున్నాము అని తెలిపారు. ఈ సమావేశంలో గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి వి జోసఫ్, గిద్దలూరు నియోజకవర్గం రైతు సంఘ కార్యదర్శి డాకాల పుల్లయ్య, సిపిఐ కంభం మండలకమిటి కార్యదర్శి వై శ్రీనివాసులు, రైతు సంఘం సభ్యులు జె అంకయ్య పాల్గొన్నారు.

# చేజర్ల మండలం నూతన ఎస్ఐగా జే తిరుమలరావు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 25)

చేజర్ల మండలం నూతన ఎస్సైగా జే తిరుమల రావు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ నెల్లూరులో వీఆర్కు బదిలీ పై వెళ్లారు. దీంతో ఈ స్థానంలో గూడూరు టౌన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జె.తిరుమలరావు చేజర్ల మండలంకు సాధారణ బదిలీల్లో భాగంగా వచ్చారు. ఇక్కడ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు.

# ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కళ్యాణం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 25)

సైదాపురం సమీపంలోని సిద్ధలకోన వద్ద కొలువై ఉన్న శ్రీ దక్షిణామూర్తి దేవాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమాల్లో దంపతులు పాల్గొన్నారు. పూజల తరువాత స్వామి, అమ్మవార్లకు వైభవంగా కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉభయ దాతలుగా క్రిష్టయ్య, కామేశ్వరి, హర్ష, రజిత, కిషోర్, హరిత వ్యవహరించారు.

# ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించాలి

## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 25)

అధికారులు ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి హాజరై ప్రాధాన్యతనిస్తూ ప్రజలు నుండి వచ్చిన ఫిర్యాదుల అర్జీలను స్వీకరించి ఎక్కువ మార్లు కార్యాలయం చుట్టూ తిప్పకుండా వెంటనే పరిష్కరించి సత్వర న్యాయం అందే విధంగా అధికారులు పనిచేయాలని కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్ రెడ్డిని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరగా ఆయన సానుకూలంగా స్పందించి అర్జీదారుల ఫిర్యాధులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# అర్జీలను సకాలంలో

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

ప్రజల నుంచి అందుతున్న అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, లోకేశ్వర రావుతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారింబడాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 266 వినతులు వచ్చాయి.



**జండర్ పోస్టర్ ఆవిష్కరణ:**

యునిసెఫ్ భాగస్వామ్యంతో సెర్ప్ వారి ఆదేశముల ప్రకారం నాయి చేతన్ 3.0, 2024 జండర్ కాంపెయిన్ లాంచింగ్ ప్రోగ్రాంలో భాగంగా జండర్ పోస్టర్స్‌ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలక్రిష్ణ, జిల్లా అధికారులతో కలసి ఆవిష్కరించి, పురుషులు, స్త్రీ లతో వేరువేరుగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తదనంతరం జిల్లా సమాఖ్య ఈసి సభ్యులు ర్యాలీ చేసి వర్చువల్ లాంచింగ్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం 25.11.2024 నుండి 23.12.2024 వరకు నాలుగు వారాల పాటు నాలుగు అంశాల మీద వారానికి ఒక అంశం చొప్పున వారంపాటు అదే అంశం పై ఎస్‌హెచ్‌జీ మెంబర్ స్థాయి నుండి వీవో, ఎంఎస్ వరకు లైన్ డిపార్ట్మెంట్ వారిని అనుసంధానం చేసుకొని నిర్వహించడం జరుగుతుంది. ఈ నిర్వహణ అనంతరం ప్రతివారం చివరలో రోజువారీగా చేసిన కార్యక్రమాల గురించి ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియాకు తెలియజేస్తూ ఎంఐఎస్ రిపోర్ట్ చేయవలసి ఉంటుంది. నాలుగు వారాల కార్యక్రమాలు ఏమనగా మొదటివారం జండర్ ఆధారిత హింస, రెండవ వారం ఆడపిల్లలకు విద్య, మూడవ వారం బాల్య వివాహాలు, నాల్గవ వారం గృహ హింస ఈ అంశాల మీద నాలుగు వారాలు లైన్ డిపార్ట్మెంట్ వారిని అనుసంధానం చేసుకొని నిర్వహించవలసినదిగా జిల్లా కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి చిరంజీవి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి వసుంధర, డ్వామా పిడీ జోసఫ్ కుమార్, ఐసిడిఎస్ పిడి మాధురి, మెప్మా పిడి రవి కుమార్, డిపిఓ వెంకట నాయుడు, పశుసంవర్ధకశాఖ జెడి డాక్టర్ బేబి రాణి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, డిడి మైన్స్ రాజశేఖర్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కంభం ఎంఈఓ2 గా బాధ్యలు చేపట్టిన శ్రీనివాసులు





(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 25)

మండల ఎంఈవో2 గా టి శ్రీనివాసులు సోమవారం నూతనంగా బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంఈవో-2 కె.శర్వాణి మార్కాపురం మండల విద్యాశాఖాధికారిగా బదిలీపై వెళ్లగా మార్కాపురం మండల విద్యాశాఖ కార్యాలయం నుండి శ్రీనివాసులు కంభం మండలానికి బదిలీపై వచ్చారు. ఎంఈఓ-1 మల్యాద్రి, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు కొండలరావు, సిఆర్పీలు,మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి, శాలువా పూలమాలతో సన్మానించారు.

# గిరిజనులపై తప్పుడు కేసులు పెట్టి, దౌర్జన్యం చేయడం ఆపాలి

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు డిమాండ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

గిరిజనులపై పోలీసుల తప్పుడు కేసులు పెట్టి, రోజు పిలిచి ఇబ్బంది పెట్టడం. కొట్టడం, దౌర్జన్యం ఆపాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం సోమవారం గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు. వివరాల్లో కెళ్ళితే సిఎస్ పురం మండలం గరిసె కుంట్ల కు చెందిన గిరిజన తెగకు చెందిన యానాది కులస్తులైన ఇండ్ల సాలమ్మ, నరేష్, మలి దేవయ్యలను డిజిపేట సమీపంలో పొలాల్లో రత్తమ్మ అనే యాదవ కులమునకు చెందిన మహిళ మరణించిందని, దానికి కారకులు గిరిజనులైన యానాదులని వారిపై శ్రీనివాస్ అనే కానిస్టేబుల్ వారిని స్టేషన్‌కి పిలిపించి కొట్టి హింసిస్తున్నారని ఆవేదన చెందారు. సీఎస్‌పురం పోలీసు వారు గిరిజనుల పై తప్పుడు కేసులు పెట్టి, కేసును పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తూ, చేయని తప్పు చేశామని ఒప్పుకోమని పోలీసు స్టేషన్‌కు తీసుకొని వెళ్ళి చిత్ర హింసలకు గురి చేయటం సరైనది కాదన్నారు. అసలు నేరస్తులు ఎవరనేది తేల్చి, పోలీసుల బారి నుండి యానాదులను కాపాడాలని ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాను కోరారు.

# సాగునీటి కాలువల ప్రత్యేక దృష్టి

### ఎమ్మెల్యే సోమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 25)

సర్వేపల్లి నియోజకవర్గంలో, కూటమిపాలనలో రైతాంగానికి అవసరమైన ప్రధాన పారుదల కాలువలు, స్థానిక రైతుల సహాయ సహకారాలతో పూడికలు తీయడంతో రైతాంగం ఎంతో సంతోషంగా ఉన్నట్లు తెలుగుదేశం క్రియాశీలక యువనేత మొగలిగుంట పోతన పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సౌత్ ఆములూరు,నీటి సంఘ పరిధిలోని ముంగలదొరువు కాలువ పనుల పరిస్థితిని వివరించారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో, రైతాంగం కాలువలు పూడిక తీయకపోవడంతో అనేక ఇబ్బందులు పడినట్లు పోతన మీడియాకు తెలిపారు. కూటమిపాలన రావడంతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియోజకవర్గంలోని కాలువలపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో,మా రైతాంగం సుభిక్షంగా ఉన్నట్లు తెలిపారు.మాజీ మంత్రి కాకాణి సోమిరెడ్డి పై అనవసర విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ముంగలదొరువు పొలాల మార్గంలోని డొంక రహదారి గొల్ల నారయ్య, పొలాల నుంచి, కోనేటి నరసింహారావు, పొలాల వరకుగ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు ఎస్ రమేష్, డి సురేంద్ర, కోనేటి వాసు, యామాలయ్య,దగ్గు మహేష్, కోనేటి సిద్దయ్య, తదితరులు ఉన్నారు.

# అవినీతికి కేరాఫ్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి జనసేన నేత గొర్రెపాటి శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

తమ నేత బాలినేని శ్రీనివాసరెడ్డిపై అవాకులు, చవాకులు పేలితే చూస్తూ ఊరుకోబోమని జనసేన నేత గొర్రెపాటి శ్రీనివాసరావు హెచ్చరించారు. సోమవారం ఆయన తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చెవిరెడ్డి పై విరుచుకుపడ్డారు. అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ అయిన చెవిరెడ్డి భాస్కరరెడ్డికి తమ నేత బాలినేని శ్రీనివాసరెడ్డిని విమర్శించే స్థాయి లేదని, జనసేన పార్టీ జిల్లా నేత గొర్రెపాటి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మాజీ మంత్రి, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పై వైసీపీ ఒంగోలు పార్లమెంటు ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి విమర్శలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి పై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. బాలినేని శ్రీనివాసరెడ్డి యువజన కాంగ్రెస్ పార్టీ లీడర్ స్థాయి నుండి రాజకీయాల్లో ఉన్నాడని, ఆయన రాజకీయాల్లో వచ్చినప్పుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి నిక్కర్ కూడా వేసుకోలేదని వ్యంగంగా మాట్లాడారు. అవినీతి గురించి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. బాలినేని శ్రీనివాసులురెడ్డి డబ్బులు ఇచ్చి పదవులు కొనుక్కునే స్థాయికి దిగజారలేదని, పదవులే ఆయనను వెతుక్కుంటూ వరించాయని పేర్కొన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబం కోసం తన మంత్రి పదవిని, భవిష్యత్తును త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కితాబిచ్చారు. తమ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి గురించి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని, ఆధారాలు ఉంటే చూపించి మాట్లాడాలని హెచ్చరించారు. రూ.8 కోట్లు ఇచ్చి ఎమ్మెల్సీ కొనుక్కొనే స్థితికి బాలినేని శ్రీనివాసులురెడ్డి దిగజారలేదని, ఆయనకు ఆఖర్మ పట్టలేదన్నారు. మళ్ళీ, మళ్ళీ ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఆదేశిస్తే ఒంగోలులో పోటీ చేశావని, అంతకు మించి నీకేం తెలుసు అని చెవిరెడ్డిని ప్రశ్నించారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోసం తాము కష్టపడి పనిచేసామని, అది మర్చిపోవడం తన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. బాలినేని పై విమర్శలు చేసేటప్పుడు ఆచితూచి మాట్లాడాలని హెచ్చరించారు.

# గంజాయి మాదక ద్రవ్యాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 25)

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ జి లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన రాజనీతి శాస్త్రం, ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో పోలీసు డిపార్ట్మెంట్ వారి సహకారంతో గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణ, సోషల్ మీడియా, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు, అంతర్జాలానికి బానిసలు కావద్దని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉలవపాడు ఎస్సై కె.అంకమ్మ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ఆన్లైన్ మోసాల గురించి వివరిస్తూ సోషల్ మీడియాలో మీయొక్క వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని, సైబర్ నేరాగాళ్ళ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. సోషల్ మీడియా వేధికలలో ఇతరులను అసభ్య పదజాలంతో దూషిస్తూ వ్యక్తిత్వహననానికి పాల్పడవద్దని, విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని, దాని కొరకు నిరంతరం శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# బందిలి బాలయ్య ఇక లేరు

(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 25)



బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి పేదల పెన్నిధి, బందిలి బాలయ్య అకాల మరణం చెందారు.వరదయ్యపాలెం మండలం కంచరపాలెం గ్రామంకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందిలి బాలయ్య చెన్నైలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచి స్వర్గస్తులైనారు. ఆయన భౌతిక కాయానికి రేపు కంచరపాలెంలోనీ ఆయన స్వగృహంలో దహనక్రియలు జరుగును. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ అశ్రు నయనాలతో నియోజకవర్గ ప్రజలు నివాళులు అర్పిస్తున్నారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 25)

మండలంలోని పలు ఎరువులు, పురుగు మందులు దుకాణాలును శ్రీకాళహస్తి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ రెడ్డి తనిఖీ చేశారు.ఈ తనిఖీ లో రికార్డులు సరిగా లేని రూ.2,86,618 విలువగల పలు పురుగు మందులు అమ్మకాలను నిలుపుదల చేశారు. రికార్డులు సరిగా నిర్వహించక పోతే చట్టపరమైన చర్యలు కు భాద్యుల కాగలరని హెచ్చరించారు. రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ఎంఆర్పీ ధరలకే మరియు అనుమతి ఉన్న కంపెనీలు మాత్రమే క్రయ విక్రయాలు జరుపవలెనని ఆదేశించారు. అలాగే ఓ ఫార్మ్ , పీసీలులో అనుమతి ఉన్నవాటినే విక్రయాలు జరుపవలెనని తెలియజేసారు. ప్రతి దుకాణదారుడు ధరల పట్టికలలో ప్రతిరోజూ వివరాలు పొందుపరచాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు వ్యవసాయ అధికారి మురళి, విస్తరణ అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1 కోటి పైగా చెక్కులు అందజేసిన మంత్రి గొట్టిపాటి







(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 25)

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బల్లికురువ మండల ఎంఆర్ఓ కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం అద్దంకి నియోజకవర్గం లోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ క్రమంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అద్దంకి నియోజకవర్గంలోని సుమారు 33 మందికి రూ. 28 లక్షలకు పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 22 మందికి రూ. 83 లక్షలకు పైగా ఎల్ఓసీలు అందజేసినట్లు తెలిపారు. నేడు 57 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 71 లక్షలకు పైగా చెక్కులు అందజేయగా... మరో 11 మందికి రూ. 30 లక్షల మేరకు ఎల్ఓసీలు అందజేసినట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అద్దంకి ప్రజలకు ఆర్థిక సాయంగా రూ. 2 కోట్లకు పైగా చెక్కులు ఇచ్చినట్లు మంత్రి రవి కుమార్ పేర్కొన్నారు. దీని ద్వారా 123 మంది లబ్ది పొందినట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నా... పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గత ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని సర్వ నాశనం చేసిందని మంత్రి విమర్శించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను అనారోగ్యాంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత నాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. నాడు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను విడుదల చేయడం పూర్తిగా ఆపేశారని మండిపడ్డారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రం పేదవాని ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఋఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చంద్రబాబు నాయుడు ఎంతో మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం మంచి ప్రభుత్వం మాత్రమే కాదు మనసున్న ప్రభుత్వం అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

# సరళా దేవి నగర్ వాసులకు వెంటనే ఇళ్లపట్టాలివ్వాలి

## శివారు కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
## రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం సమస్యలపై వెంటనే స్పందించాలి
## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్
## సిపిఐ ఒంగోలు నగర సమితి ఆధ్వర్యంలో
## కలెక్టర్‌కు సామూహిక అర్జీల అందజేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

ఒంగోలు 41వ డివిజన్ పేర్నమెట్ట సరళాదేవి నగర్ వాసుల ఇళ్లకు వెంటనే పట్టాలు ఇవ్వాలి, శివారు కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని,రోడ్లు, డ్రైనేజ్, తాగునీరు వంటి సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సిపిఐ ఒంగోలు నగర సమితి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్కు సామూహిక అర్జీల అందజేత కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎం ఎల్ నారాయణ నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ పేర్నమెట్ట సరళాదేవి నగర్‌లో 20సంవత్సరాలనుండి ఇళ్లు వేసుకొని ఎస్సీ, ఎస్టీ , బిసి, మైనారిటి కులములకు చెందిన 184 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారన్నారు. ఒంగోలు కార్పొరేషన్ వారు సరళా దేవి నగర్ వాసులకు విద్యుత్, మరుగుదొడ్లు,నీటి వసతి కల్పించారన్నారు.గత 20సంవత్సరాలుగా ఎన్ని పర్యాయాలు కాలనీ వాసులు సమస్యలను విన్నవించినా అధికారులు స్పందించలేదన్నారు.మరోవైపు ప్రభుత్వాలు




అర్హులైన వారందరికి ఇళ్ల స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించిఇస్తామని ప్రకటనలు చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వం లో ఒంగోలు నగరం లో 22వేల మందికి పట్టాలు హార్భటంగా ఇచ్చి పొజిషన్ చూపించలేదన్నారు.అ పట్టాలు నేడు ప్రశ్నర్ధకంగా మారాయన్నారు.మాటలు కట్టిపెట్టి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని, పేర్నమెట్ట సరళాదేవి నగర్ వాసులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ



కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసులు, సరళా దేవి నగర్ కార్యదర్శి కైలా అజయ్ వదలదిమంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా సిపిఐ కార్యాలయం మల్లయ్యలింగంభవన్ వద్దనుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

# సాయిబాబా దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన సింగంపల్లి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 25)

కనిగిరి శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానం నందు శ్రీ భవాని శంకర స్వామి వారికి ఈరోజు కార్తీక నాలుగవ సోమవారం సందర్భంగా ఉదయం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన జరిగినది. సాయంత్రము స్వామివారికి ప్రత్యేక అలంకరణ కార్యక్రమాన్ని చేశారు. బాబా ఆలయంలోని అయ్యప్ప స్వామి పీఠం వద్ద పడి పూజా కార్యక్రమం ఉభయ దాతలు సింగంపల్లి రాంప్రసాద్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంగుబోట్ల ఇందు శర్మ, వి. రామకృష్ణ స్వామి, మణికంఠ స్వామి, నారాయణస్వామి, ప్రిన్స్ స్వామి, దర్శి బుజ్జి స్వామి, ఆలయ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, విసి రామశాస్త్రి, శ్రీ సాయి మహిళా సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.



# హింస లేని సమాజం సాధించాలి

## బేతూన్ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ ఉదయిని




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

మహిళలు చిన్నారులకు రక్షణ లేని పరిస్థితి సమాజంలో ఏర్పడిందని, ప్రతిక్షణం ఎక్కడో ఒకచోట అకృత్యాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఈ దారుణాలను అరికట్టి హింస లేని సమాజం సాధన కోసం కృషి చేయాలని బేతూన్ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ ఉదయిని పిలుపునిచ్చారు. ప్రపంచ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని హర్షిని కాలేజిలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో మహిళలపై హింస - మానవ హక్కుల ఉల్లంఘన అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సెమినార్కు ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా " ఉదయిని మాట్లాడుతూ సమాజంలో పెచ్చరిల్లుతున్న హింస, అకాయిత్యాలు మహిళా సమానత్వానికి, సమాజాభ్యున్నతికి ఆటంకంగా మారుతున్నాయని అన్నారు. నిత్యం కుటుంబంలో హింస, పని ప్రదేశంలో హింస, పబ్లిక్ స్థలాల్లో హింస, మహిళలకు ఏ ప్రదేశంలోనూ రక్షణ లేని స్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఏ వయసు అనే తారతమ్యం లేకుండా అఘాయిత్యాలు జరుగుతున్నాయని అన్నారు. వీటి నుండి రక్షణ కల్పించాలని జరిగిన ఉద్యమాల ఫలితంగా అనేక చట్టాలు వచ్చాయని ఆమె గుర్తు చేశారు. ఆ చట్టాలను ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేయకపోవడం, సకాలంలో తగిన శిక్షలు విధించకపోవడం, నిందితులకు రాజకీయ నేతల అండ ఉండటంలాంటి చర్యల ఫలితంగా కేసులు నీరు గారి పోతున్నాయని అన్నారు. దేశంలో పితృస్వామిక బావజాలం వేళ్ళూరుకొని ఉందని అన్నారు. అదే హింస పెరగటానికి దారితీస్తుందని, హింసను ప్రశ్నించరాదని, సర్దుకుపోవాలని, పెరుగుతున్న హింసను తక్కువ చేసి చూపే విధంగా, ప్రతిఘటనను అనిచి పెట్టే విధంగా ఆ భావజాలం సమాజంలో కొనసాగుతుందని అన్నారు. 1999 నుండి ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 25న హింస వ్యతిరేక దినోత్సవం జరుగుతుందని అన్నారు. స్త్రీలపై జరుగుతున్న హింస, లైంగిక వేధింపులు, అత్యాచారాలు, ఆత్మ న్యూనతా భావం రూపుమాపి మహిళా సమానత్వాన్ని సాధించే లక్ష్యంగా గత 25 సంవత్సరాలుగా ఐక్యరాజ్యసమితి పిలుపుమేరకు అనేక సభలు , సమావేశాలు జరుగుతున్నాయని అన్నారు. మహిళలకు ఉన్న హక్కులు చట్టాలను ప్రభుత్వాలు ప్రచారం చేయాలని, హింస, అకృత్యాలపై శిక్షలు వేగవంతంగా, కఠినంగా ఉండాలని, మహిళల సమానత్వ ప్రాధాన్యతను నేర్పే విధంగా ప్రాథమిక విద్యా స్థాయి నుండే ప్రభుత్వాలు కృషి చేయాలని, మహిళల హక్కులు కూడా మానవ హక్కులుగా పాలకులు గుర్తించాలని, తద్వారా హింస రహిత సమాజం సాధ్యమవుతుందని ఆమె ఆకాంక్షించారు. మహిళలు అంతరిక్షంలోకి పోతున్న నేటి సమాజంలో కూడా అమ్మో అమ్మాయి పుట్టిందే అనే ఆందోళనలో తల్లిదండ్రులు ఉండే పరిస్థితి కొనసాగడం విషాదకరమని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలోనూ, అత్యున్నతమైన విద్య లోను, వైద్యులు గాను, సైనికులు గాను, ఇంజనీర్లు గాను అన్నింటా అగ్ర భాగానికి ఎదుగుతున్న మహిళను అనిచిపెట్టే విధంగా ఈ హింస పెచ్చరిల్లుతున్నదని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింసకు సంబంధించి సగటున రోజుకు 70 కేసులను నమోదు అవుతున్నాయని అన్నారు. ఈ ఘటనలలో అసలు కేసులు దాకా రానివి అత్యధిక శాతం ఉంటున్నాయని అన్నారు. ఈ ఘటనలు విపరీతమవడానికి ప్రధాన కారణం సమాజంలో నేటికీ కొనసాగుతున్న సనాతన సాంప్రదాయాలు, మనుధర్మ శాస్త్ర భావజాలం అన్నారు. వీటితోపాటు మద్యం, మత్తు మందులు, సాంకేతిక పరిజ్ఞానంతో అందుబాటులోకి వచ్చిన అశ్లీల దృశ్యాలు ఉత్ప్రే రకాలుగా పనిచేస్తున్నాయని అన్నారు. ఈ నేరాలను అరికట్టడానికి, అవసరమైన చర్యలు గుర్తించడానికి న్యాయని పనులతో సామాజికవేత్తలతో ప్రభుత్వం ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. మహిళలకు రక్షణగా తెచ్చిన చట్టాలు సక్రమ ప్రభుత్వాల అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ సెమినార్‌లో ఐద్వా నేతలు యస్‌కె నాగూర్ బి, బి రాజ్యలక్ష్మీ, బి గోవిందమ్మ, బి పెద్ద గోవిందమ్మలు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి సుజాత మహిళా గేయాలు ఆలపించారు.

# సాగర్ నీటితో చెరువులన్నీ నింపాలి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

నాగార్జున సాగర్ కాలువ నుండి నీటిని విడుదల చేసిన నేపథ్యంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తాగునీటి చెరువులన్నీ నింపాలని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆదేశించారు. ఒంగోలులోని తన చాంబర్లో ఇరిగేషన్ అధికారులతో దామచర్ల సమీక్షించారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి తాగునీటి చెరువు గురించి, వాటి నిర్వహణ గురించి ఎం ఎల్ ఏ అధికారులతో సమీక్షించారు. నీటిని పంపింగ్ చేసే చెరువులను బ్లీచింగ్ చేస్తూ శుభ్రంగా ఉండేలా ఆర్ దబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారులను సమన్వయం చేసుకోవాలని జనార్దన్ రావు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డీఈలు సతీష్, పద్మావతి, మైనర్ ఇరిగేషన్ డీఈ శివరామప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేత జాగర్లమూడి రామారావు మృతి తీరని లోటు

## జాగర్లమూడి పార్థీవదేహానికి నివాళులర్పించిన డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా, దేవరపల్లి సుబ్బారెడ్డి



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, నవంబర్ 25)

మర్రిపూడి మండలం వేమవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ సొసైటీ ప్రెసిడెంట్ స్నేహశీలి, మృదుస్వభావి జాగర్లమూడి రామారావు ఆకస్మిక మృతి తీరని లోటు అని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు.. రామారావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు సైదా. ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ రామారావు గత 30 సంవత్సరాల నుంచి తనతో స్నేహ సంబంధం కలదని, తను వయసులో తనకంటే పెద్దవాడైన అన్నదమ్ములు గా కలిసి మెలిసి ఉండే వారమని ఆయన అన్నారు. జాగర్లమూడి రామారావు స్నేహశీలి అందరితో సాన్నిత్యంగా ఉండే వ్యక్తి అంటూ కనిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దేవరపల్లి సుబ్బారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రామారావు కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

# మండలంలో ఎరువులు, పురుగుమందు దుకాణాలుతనిఖీ

## సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ నాగరాజు






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 25)

కావలి సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ నాగరాజు ఇంటర్నల్ సెక్యూర్డ్ గా కందుకూరు నియోజకవర్గానికి నియమించగా ఉలవపాడు మండలంలోని ఉలవపాడు, అలగాయపాలెం, కరేడులో ఎరువులు పురుగుమందు దుకాణాలలో తనిఖీలు నిర్వహించి ఓ ఫార్మ్ లేని ఎరువులను అమ్మకుండా నిలిపివేయడం జరిగింది. అంటే తిరిగి ఓ ఫార్మ్ లైసెన్స్ లో ఇంక్లూడ్ చేసేవరకు స్టాఫ్ సేల్ ఇవ్వడం జరిగింది. ఈ ఎరువుల నిల్వలను విలువతో లెక్కిస్తే రూ.6,60,080 ఎరువులను అమ్మకుండా నిలిపివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని బి. తిరుమల జ్యోతి పాల్గొనడం జరిగింది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సైబర్ క్రైమ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండండి




## ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్త పాటించండి
## అపరిచిత ఫోన్ కాల్స్ వస్తే తస్మాత్ జాగ్రత్త
## పిఎన్‌సిఏ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
## సింగరాయకొండ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హజరత్తయ్య, ఎస్ఐ బి మహేంద్ర

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, నవంబర్ 25)

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం సోమరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పిఎన్‌సిఏ కళాశాల ప్రాంగణంలో సోమవారం నాడు సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హాజరత్తయ్య, ఎస్సై బి.మహేంద్ర కళాశాల ప్రాంగణంలో బాల,బాలికలకు ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం వారికి అర్థమయ్యే విధంగా ఎంతో ఓపిగ్గా కృతనిశ్చయంతో పట్టుదలతో విద్యార్థినీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పలు రకాలుగా సైబర్ నేరాల పట్ల వివరించి తెలిపినారని కళాశాల ప్రాంగణం విద్యార్థిని విద్యార్థులు పోలీసు యంత్రాంగం పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు . ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ హజ రత్తయ్య మాట్లాడుతూ మీ సెల్ ఫోన్ లకు ఫేక్ కాల్స్ పట్ల చాలా జాగ్రత్తగా ఉండవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉందని ఆయన తెలిపారు ఫేస్బుక్ ట్విట్టర్ వాట్సప్ అకౌంట్లకు వచ్చే అనుమానిత లింక్స్ మెసేజ్లు పట్ల జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. బ్యాంకు సిబ్బంది అని పేరు చెప్పి ఫోన్ మీ ఫోన్ కాల్స్ కి వచ్చినట్లయితే ఎవరైనా అపరిచితులు ఓటీపీలో చెప్పమని అడిగితే వారి పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన వివరించి తెలిపారు. అనుమానిత వ్యక్తులకు ఫోన్లు మరియు ఏటీఎం కార్డులు ఇవ్వకూడదని ఆయన అన్నారు. పోలీస్ ఆఫీసర్స్ అని చెప్పి మీపై కేసులో ఉన్నాయని ఒకవేళ చెప్పి వచ్చే ఫేక్ కాల్స్ పట్ల తస్మత్ జాగ్రత్త అని ఆయన హెచ్చరించారు. మహిళలపై విద్యార్థులపై జరిగే నేరాలు పట్ల అపరిచిత వ్యక్తుల పట్ల బాధపడుతున్న బాధితులు ధైర్యంగా ఎదుర్కొని జరిగిన విషయం గురించి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై బి మహేంద్ర దృష్టికి తీసుకువచ్చినట్లు అయితే ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలవంచకుండా జిల్లా పోలీస్ బాస్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు చట్టం ప్రకారం ఎంతటి వారి మీదైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఒకవేళ బయటకు వేరే పని మీద వచ్చినప్పుడు గుర్తుతెలియని వ్యక్తులు వాహనాలు ఎక్కడం గానీ వారితో సెల్ఫీలు దిగటం వంటి వాటికి దూరంగా ఉండాలని ఎస్సై బి మహేంద్ర తెలియజేశారు . రోడ్డు ప్రమాదాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించాలని వారు అన్నారు.

మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్క విశ్వక్రా వాహనం దారుదు తమ తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను వాహనంలో ఉంచాలని కచ్చితంగా హెల్మెట్ ధరించి ప్రభుత్వ రూల్స్ కు లోబడి వాహనాలు నడపాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ హజ రత్తయ్య ఎస్సై బి మహేంద్ర తెలిపారు . ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వారు తెలియజేశారు . అదేవిధంగా మాదక ద్రవ్యాల పై వాడకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థినీ విద్యార్థులకు వివరించి తెలిపారు. ఎక్కడైనా మాదకద్రవ్యాలు రవాణా చేసే వ్యక్తులు ఎవరైనా మీకు తెలిసినట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి వచ్చి సమాచారం తెలపాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పై వారు తెలిపారు . మాదకద్రవ్యాలు వాడకం వల్ల జరిగే ఇబ్బందులపై అవగాహన పూర్తిస్థాయిలో వారికి అర్థమయ్యే విధంగా స్థానిక సీఐఎస్ఐ లు కళాశాల ప్రాంగణంలో బాలబాలికలకు తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ ప్రతి ఒక్క వ్యక్తి సైబర్ నేరాల కింద చాలా జాగ్రత్త వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజ రత్తయ్య ఎస్ఐ బి మహేంద్ర, కళాశాల యాజమాన్యం సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని కళాశాల యాజమాన్యం స్థానిక పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# నెల్లూరులోనే ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయండి

## ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌కు
## ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 25)

నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి సహకరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్‌కుమార్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. ఈ సందర్భంగా ఆయనకు ఈఎస్ఐ హాస్పిటల్ మార్పుపై విజ్ఞప్తి చేశారు. ఈఎస్ఐ హాస్పిటల్ కోసం నెల్లూరు హెడ్‌క్వార్టర్ పరిధిలో 2.18 ఎకరాల స్థలం అందుబాటులో ఉందన్నారు. నెల్లూరుకు కేటాయించిన 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రిని విజయవాడలోని ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అథారిటీ వారు.. స్థలాభావం అన్న కారణంతో తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం కనుపూరు బిట్-1 గ్రామంలో ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్నారని, నెల్లూరులో భూమి అందుబాటులో ఉన్న కారణంగా ఆసుపత్రిని ఇక్కడే ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా తక్కువ స్థలంలోనే ఈఎస్సై హాస్పిటల్స్ కట్టిన విషయాలను ఎంపీ గారు డైరెక్టర్ జనరల్ దృష్టికి తీసుకువెళ్లారు. తిరునల్వేలిలో 2.20 ఎకరాల్లో, యానాంలో 1 ఎకరం విస్తీర్ణంలోనే నిర్మించారన్నారు. తిరుపతి పరిధిలోని శ్రీసిటీలో ఇఎస్ఐ ఆసుపత్రి ఇప్పటికే మంజూరైందని, కృష్ణపట్నం పోర్టులో మరో ఇఎస్ఐ ఆసుపత్రిని ప్రతిపాదించారన్నారు. కాబట్టి, నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని నెల్లూరు హెడ్ క్వార్టర్స్‌లో ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో, భూ విస్తీర్ణం నిబంధనను సడలించాలన్న తన అభ్యర్థనను పరిశీలించి, నెల్లూరులో అందుబాటులో ఉన్న 2.18 సెంట్ల స్థలంలో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి తగిన సూచనలు జారీ చేయాలని కోరారు.

# భవనాలు, లేఅవుట్ల అనుమతులు సులభతరం

## టౌన్ ప్లానింగ్ విభాగంలో సంస్కరణల పై వేసిన కమిటీ రిపోర్ట్‌కు సీఎం ఆమోదం
## మున్సిపల్ శాఖపై ముగిసిన సీఎం చంద్రబాబు సమీక్ష
## మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 25)



15 మీటర్ల ఎత్తు వరకూ భవనాల నిర్మాణాల ప్లాన్‌లకు మున్సిపల్ శాఖ అనుమతి అవసరం లేదని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం అమరావతిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో సంస్కరణలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో సంస్కరణ ల పై వేసిన కమిటీ రిపోర్టుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపారని మంత్రి నారాయణ తెలిపారు. సమీక్ష అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. లైసెన్సెడ్డ్ సర్వేయర్లు సంబంధిత ప్లాన్ ఆన్ లైన్‌లో పెట్టి నగదు చెల్లిస్తే అనుమతి వచ్చేస్తుందన్నారు. ఫౌండేషన్ వేసిన తర్వాత ఆన్‌లైన్‌లో అప్లై చేస్తే సరిపోతుందన్నారు. అంతా సక్రమంగా ఉందో లేదో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ వెరి ఫై చేస్తోందని తెలిపారు. ఏమైనా అక్రమాలు జరిగితే సర్వేయర్ల లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీని వల్ల 95 శాతం మంది ప్రజలు మున్సిపల్ ఆఫీస్‌ల చుట్టూ తిరిగే అవసరం ఉండదన్నారు. భవనాల అనుమతులకు డిసెంబర్ 31 నుంచి సింగిల్ విండో విధానం అమలు చేస్తామన్నారు. టీడీఆర్ బాండ్లు అవసరం లేని వారికి ఆ విలువకు సంబంధించి అక్కడే నిర్మాణం చేసుకునేలా అనుమతి ఇస్తామన్నారు. 500 చదరపు అడుగులు దాటిన నివాస భవనాలకూ సెల్లార్ పార్కింగ్‌కు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. లే అవుట్లలో ఇక నుంచి 9 మీటర్ల రోడ్డును మాత్రమే వదిలేలా వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. టీడీఆర్ బాండ్ల అక్రమాలల్లో తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని స్పష్టం చేశారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)



హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పోలీస్ కానిస్టేబుల్ భాగ్యరాజు సతీమణి ఝాన్సీకి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వెల్ఫేర్ నుండి ఎమర్జెన్సీ కింద రూ. 1లక్ష రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అందజేశారు. దర్శి సర్కిల్ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ జి భాగ్యరాజు 22.11.2024న తన ఇంట్లో ప్రెజర్ కుక్కర్ మూత తీస్తుండగా ప్రమాదవశాత్తు కుక్కర్ పేలి, అందులో ఉన్న పదార్థం తన ముఖము, ఛాతీపై పడి చర్మం కాలిపోయాయి. అలాగే శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు భాగ్యరాజును చికిత్స నిమిత్తం ఒంగోలు ఉషా సర్జరీ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీస్ కానిస్టేబుల్ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుండి ఎమర్జెన్సీగా లక్ష రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య స్థితుగతులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, వైద్య చికిత్సలు, ఇతర ఏ అవసరం ఉన్నా, ఏ సహాయం కావాలన్నా ఏ సమయంలో నైనా ఫోన్ ద్వారా తెలియజేయవచ్చన్నారు. ఎప్పటికప్పుడు కానిస్టేబుల్ ఆరోగ్య స్థితిగతులను గూర్చి తనకు తెలియజేయాలని, మెరుగైన వైద్యం అందించి క్షేమంగా తిరిగి కోలుకునేంత వరకు పోలీస్ అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు. భాగ్యరాజు ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడమే కాక, ఆర్థిక సాయం అందించడం పై ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కు కానిస్టేబుల్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నెహ్రూ యువ కేంద్ర, పీహెచ్‌పీ ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద ఒక మొక్క





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 25)

నెహ్రూ యువ కేంద్ర, నెల్లూరు, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, జిల్లా యువజన సర్వీసుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "అమ్మ పేరు మీద ఒక మొక్క నాటండి కార్యక్రమం" వెంగళరావు నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల (తాతయ్య బడి) నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్.5.2024 సందర్భంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద మొక్క నాటమని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని వెంగళరావు నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రీభారతి మొక్కను నాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సెట్నెల్ సీఈవో బి.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రతి ఒక్కరూ ప్రతి సంవత్సరం అమ్మ పేరు మీద మొక్క నాటాలని, వాటిని కాపాడుకోవాలని తెలియజేశారు. జిల్లా యువజన అధికారి ఎ.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గాలి, నీరు, నిప్పు, వాతావరణమును సమగ్రంగా కాపాడుకున్నప్పుడే మనుగడ సాగించగలమని, ఈ దిశగా మనందరం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.పీ జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం భూషణ్ కుమార్, సెట్నెల్ సిబ్బంది, యన్.వై.కె సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్‌గా సావిత్రి నియామకం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 25)

విజయవాడ లోని బీసీ భవన్‌లో సోమవారం సావిత్రి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని అంకితభావంతో పేద రజక కులస్తులకు మేలు జరిగేలా చూస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లా, మండల కేంద్రలలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దేవలూటి శంకర్, రాజా శ్రీకాంత్, శ్రీనివాసులు, శ్వేత, పద్మజ, శివశంకర్,పొట్లదుర్తి బుజ్జయ్య, నీలపు సురేంద్ర బాబు, రజిని, సుమిత్రాదేవి, రాము, తోరటి శ్రీనివాసరావు, రాచకొండ కోటేశ్వరావు, కేతిగుంట్ల సుబ్బారాయుడు, కోరంగి ప్రసన్నకుమార్, గోపి రజక, భాస్వరాజ్, పోసిబాబు సావిత్రికి శుభాకాంక్షలు తెలియజేసారు.

# నగరంలో వాటర్ పైప్‌లు లీకులు లేకుండా చూడాలి

## కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయము నందు కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు వాటర్ వర్క్స్ వర్కర్లను (టర్న్ కాక్), ఎలక్ట్రిషియన్లు, పార్క్ వర్కర్లకు వేసే మాస్టర్‌ను ఆకస్మిక తనిఖీ చేసినారు. ఒంగోలు నగరంలో ఎక్కడా వాటర్ పైప్ లు లీకులు లేకుండా చూడాలని, మంచి నీటి సరఫరా సమయములలోనే సరఫరా అగునట్లు చూడవలసిందిగాను, ఒకవేళ సమయములో మార్పులు వున్న యెడల సంబంధిత ప్రజలకు సమాచారము తెలియజేయవలసినదిగాను, మంచినీటి పైప్ లైన్ లు కాలువలలో లేకుండా తగిన చర్యలు తీసుకొనవలసినదిగాను, మంచి నీటి సరఫరాకు సంబంధించి ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించవలసినదిగాను, వాటర్ ట్యాంక్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి దానికి సంబంధించిన ఫోటోలను, రికార్డు ల యందు నమోదు చేయాలన్నారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా వారికి నిదానముగా అర్థమయ్యే విధముగా సమాధానము చెప్పవలసినది గాను, నీటి సరఫరాకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా యస్.యస్. ట్యాంక్ ల వద్ద, ఫిల్టర్ బెడ్ ల వద్ద కరెంట్ కు అంతరాయము లేకుండా వుండునట్లు చూడవలసిందిగాను వాటర్ వర్క్స్ వర్కర్లను (టర్న్ కాక్), ఎలక్ట్రిషియన్లు ఆదేశించినారు. పార్కులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ మొక్కలకు సకాలము నీరు పోసి మొక్కలు ఎండిపోకుండా పార్కును సుందరవనంగా వుండునట్లు చూడాలని పార్క్ వర్కర్లను ఆదేశించినారు. అందరు సిబ్బంది వారి విధులను సక్రమముగా నిర్వహించవలసినదిగాను లేనిచో వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొనబడునని ఆదేశించారు. ఒంగోలు నగర సుందరీకరణకు సంబంధించి ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "వార్డుకో వారం" కార్యక్రమములో భాగంగా 50 వ డివిజన్ వేంకటేశ్వర కాలనీ సచివాలయం పరిధిలో త్రోవగుంట నందు జరుగుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. డివిజన్లో కాలువలలో పేరుకుపోయిన చెత్త చెదారాలను శుభ్రం చేయించుట, రోడ్డుకు ఇరువైపులా మట్టి దిబ్బలను, పిచ్చి మొక్కలను తొలగించుట, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయించవలసినదిగా, ఖాళీ స్థలాల్లో వున్న చెత్తా చెదారాలను, పిచ్చి మొక్కలను శుభ్రం చేయించవలసిందిగా సంబంధిత స్థల యాజమానులకు నోటీసులు జారీ చేసి త్వరితగతిన శుభ్రం చేయునట్లు



చర్యలు తీసుకోవలసినదిగాను, సంబంధిత వార్డు శానిటరీ సెక్రటరి వారిని, రోడ్లపై గుట్టలుగా ఇంటి నిర్మాణ సామాగ్రిని త్వరితగతిన శుభ్రం చేయించాలని వార్డు ప్లానింగ్ సెక్రటరి వారిని, ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి వీధి దీపాల మరమత్తులు, వాటర్ పైప్ లైన్ లీకేజీల మరమత్తులు, రోడ్డు గుంతలు పూడ్చివేయడం, డ్రైన్ క్లీనింగ్ (డి సిల్టేషన్) చేయించవలసినదిగా సంబంధిత వార్డు ఎమినిటీస్ సెక్రటరిలను ఆదేశించారు. త్రోవగుంట ఫ్లై ఓవర్ ఓవర్ సమీపములో గల యం.పి.పి. స్కూల్ ముందు వున్న షాప్ లను తొలగించి స్కూల్ నందు వున్న చెత్త, చెదారాలను శుభ్రం చేయించవలసినదిగాను సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ వారిని ఆదేశించారు. "వార్డుకో వారం" కార్యక్రమములో కమిషనర్‌తో పి.వి.అనిల్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , అంబటి ప్రసాద్ రావు, 50 డివిజన్ కార్పొరేటర్ , షేక్ బాబీ, శానిటరీ ఇన్స్పెక్టర్ , మిరియం శ్రీనివాసులు, నారాయణ, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్, శానిటేషన్ సిబ్బంది, వార్డ్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాలన్నీ టీడీపీ పార్టీకే దక్కాలి

## టిడిపి క్యాడర్‌ను ఆదేశించిన ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 25)

త్వరలో జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో మన పార్టీ బలపరచిన అభ్యర్థులే గెలవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు స్పష్టం చేశారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సాగునీటి చెరువుల పరిధిలోని తెలుగుదేశం నాయకులతో జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తెలుగుదేశం పార్టీ బలపరచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు.

# సైబర్ నేరాల పై అవగాహన సదస్సు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 25)



ఎంఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరగాళ్ల నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలను ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి తెలియజేసారు. కనిగిరి మున్సిపాలిటీలో ఎంఎస్ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సోమవారం ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ రెడ్డి, హెచ్ బాషా, కనిగిరి పీఎస్‌ను సందర్మర్శించి విద్యార్థులతో




ముచ్చటించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో యువత పాత్ర, డ్రగ్స్ వ్యతిరేక పనులు, మహిళ పై నేరాలు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు సైబర్ నేరగాళ్ల గురించి తగు జాగ్రత్తలు వారి కుటుంబ సభ్యులకు తెలిపారు.

# శివ కేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీక మాసం

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 25)

శివకేశవులకు కార్తీక మాసం ఎంతో ప్రీతికరమైనదని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రాంతంలో గల వివిఎన్ గార్డెన్స్ నందు బ్రహ్మకుమారిస్ ఓంశాంతి స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాసం ఆధ్యాత్మిక రహస్యం కార్యక్రమానికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కార్తీకమాసానికి మించిన మాసం లేదని ఈ మాసంలో చేపట్టిన ఎటువంటి కార్యక్రమమైన దిగ్విజయంగా ముగిస్తారని ఆయన అన్నారు. బ్రహ్మకుమారిస్ సంస్థ గురించి సంస్థ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. 1937 స్థాపించిన ఈ సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు మరెన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేసి సమాజ ఉన్నతికి పాటుపడుతుందని ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకమన్నారు. ప్రజలు భక్తి భావంతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకొని తోటి వారికి సహాయ పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు పట్టణ అధ్యక్షులు కొమ్మెర దుర్గారావు మాజీ మున్సిపల్ చైర్మన్ కునిశెట్టి వెంకటేశ్వర్లు కంభంపాటి అనిల్ డాక్టర్ కమలహాసన్ రావు బ్రహ్మకుమారి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.





# మీకోసం భవనానికి ఎమ్మెల్యే కందుల భూమి పూజ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌చార్జి, నవంబర్ 25)

మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించనున్న మీకోసం భవనానికి సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ తో కలిసి ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి భూమి పూజ చేశారు. సమావేశాల అవసరాల నిమిత్తం 55 లక్షల ఎంపీ నిధులతో భవనాన్ని నిర్మిస్తున్నట్లు సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ తెలిపారు. జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించుకునేందుకు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, సిఐ సుబ్బారావు, ఎమ్మార్వో చిరంజీవి, నాయకులు మలపాటి వెంకట్రెడ్డి, సీనియర్ నాయకులు బాలుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై ఎస్ఐ అనిల్ కుమార్ దాడి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 25)

శివాపురం గ్రామానికి చెందిన ఆరు మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2,609 నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎంతటి వారైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో నిరంతరం పోలీసుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. మఫ్టీలో ఉంటూ గ్రామంలోని విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని తెలియజేశారు.

# శివాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే జూలకంటి భూమి పూజ

(షణ్ముఖ వెలుగు, మాచర్ల, నవంబర్ 25)

దుర్గి మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. సోమవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో చేపట్టిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ గ్రామ శివాలయ నిర్మాణంలో భాగస్వామ్యం అవటం ఎంతో ఆనందకరమని ఇలాంటి మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు అవటం పూర్వజన్మ సుకృతం అని అన్నారు అనంతరం గ్రామస్తులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే జూలకంటి కి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, నవంబర్ 25)

మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పంపిణీ చేశారు. సోమవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 27 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.34 లక్షల విలువ కలిగిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం




## ఎమ్మెల్యే జూలకంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల, నవంబర్ 25)

దుర్గి మండల పరిధిలోని గ్రామాలను అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం దుర్గి మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మండల పరిషత్ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని మాట్లాడారు. అధికారులు ప్రజా ప్రతినిధులు భేషజాలకు పోకుండా పరస్పర సహకారం సమన్వయంతో ప్రణాళికబద్ధంగా శాఖల వారీగా అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని కోరారు. స్వల్పకాలిక ప్రయోజనాల కొరకు కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాల కొరకు పనులు చేయాలని అధికారులను కోరారు. మండల పరిధిలో శాఖల వారీగా అభివృద్ధికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.